జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 8 ఆగస్టు 2026 | సంపుటి : 17 | సంచిక :16 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# డీసీసీ అధ్యక్షుల మార్పు?



**ఉత్తర తెలంగాణకు చెందిన నలుగురు పార్టీ అధ్యక్షులను మార్చే యోచనలో అధిష్టానం**

**ఇటీవల ఢిల్లీలో జరిగిన టీపీసీసీ సమన్వయ కమిటీ సమావేశంలో చర్చ**

**ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వారినే టార్గెట్ చేశారంటున్న డీసీసీ అధ్యక్షులు**

**సంగారెడ్డి, రంగారెడ్డి, రామగుండం టౌన్ అధ్యక్షుల నియామకానికి పరిశీలకుల నియామకం**

**అన్ని జిల్లాల పార్టీ అధ్యక్షులకు ర్యాంకింగులిచ్చిన అధిష్టానం**

హైదరాబాద్:
నియామకాలు జరిగి నిండా సంవత్సరం కాకముందే జిల్లా కాంగ్రెస్ (డీసీసీ) అధ్యక్షులను మార్చేందుకు రంగం సిద్ధమవుతోంది. ఉత్తర తెలంగాణకు చెందిన నలుగురు డీసీసీ అధ్యక్షుల పనితీరు బాగాలేదని ఏఐసీసీకి నివేదికలు వెళ్లిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇటీవల ఢిల్లీలో జరిగిన టీపీసీసీ సమన్వయ కమిటీ సమావేశంలో డీసీసీ అధ్యక్షుల పనితీరుపై చర్చ జరిగిందని, ఈ చర్చలో ఏఐసీసీ అభిప్రాయాన్ని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారని, ఇందుకు సమన్వయ కమిటీ కూడా అంగీకారం తెలిపిందని సమాచారం. దీంతో త్వరలోనే డీసీసీ అ్యధ్యక్షుల మార్పులుంటాయనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది. సమన్వయ కమిటీ సమావేశంలో రాష్ట్రంలోని అందరు డీసీసీ అధ్యక్షుల పనితీరు మదింపు నివేదికలను మీనాక్షి ప్రవేశపెట్టారు. జిల్లాల వారీగా పలు సూచికల ఆధారంగా ర్యాంకింగులిచ్చిన ఆమె.. కొందరి పనితీరు బాగాలేదని సీఎం రేవంత్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ సమక్షంలోని కమిటీ దృష్టికి తెచ్చారు. ఈ జాబితాలో మహిళలతోపాటు ఒకరిద్దరు ఎమ్మెల్యేలు కూడా ఉన్నట్టు తెలిసింది. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు నిర్వహించడంలో, జిల్లాలోని పార్టీ నాయకత్వాన్ని సమన్వయం చేసుకోవడంలో వీరు విఫలమవుతున్నారని, ఏఐసీసీకి తగిన సమాచారం ఇవ్వడం లేదని ఆమె సమన్వయ కమిటీ దృష్టికి తీసుకొచ్చారని, ఈ నేపథ్యంలోనే సమన్వయకమిటీ అంగీకారం మేరకు త్వరలోనే ఆ ముగ్గురు లేదా నలుగురు డీసీసీ అధ్యక్షుల మార్పు ఉంటుందని గాంధీభవన్ వర్గాలంటున్నాయి. తమ విషయంలో సామాజిక అన్యాయం జరుగుతోందని కొందరు డీసీసీ అధ్యక్షులు ఆరోపిస్తున్నారు. అగ్రవర్ణాలకు చెందిన డీసీసీ అధ్యక్షుల పనితీరుపై ఎలాంటి సమీక్ష ఎందుకు జరపడం లేదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన తమ పనితీరును మాత్రమే ఎందుకు లెక్కగడుతున్నారని ప్రశ్నిస్తున్నారు. జిల్లాలోని నేతలందరినీ కలుపుకొని వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామని, కొందరు రావడం లేదని, వారితో సఖ్యత కుదరడం లేదని, ఈ విషయంలో టీపీసీసీ, ఏఐసీసీలు ఎలాంటి చొరవ తీసుకోకుండా తాము కలుపుకొని పోవడం లేదని అనడంలో అర్థం లేదని వారంటున్నారు.



# నీటి సమస్యకు చెక్..

చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) ఆవరణలో ఇంజక్షన్ వెల్ ఏర్పాటు చేసేందుకు గ్రామపంచాయతీ నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం (ఎన్‌ఓసీ) జారీ చేసింది. గ్రామంలో భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు ఎండిపోవడంతో తాగునీటి సమస్య తీవ్రంగా మారిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఇంజక్షన్ వెల్ ద్వారా వర్షపు నీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలమట్టం పెరగడంతో పాటు గ్రామంలోని బోర్లలో నీటి లభ్యత మెరుగుపడుతుందని గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి పేర్కొన్నారు. ఈ పనుల అమలుకు గ్రామ పంచాయతీతో పాటు గ్రామ ప్రజలు కూడా పూర్తి సహకారం అందిస్తామని ఎన్‌ఓసీలో స్పష్టం చేశారు. దీంతో గ్రామంలో నీటి సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# అరైవ్ అలైవ్"తో విద్యార్థుల్లో ట్రాఫిక్ చైతన్యం



విద్యార్థుల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించి, ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని అలవరచే లక్ష్యంతో మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం కార్ఖానాలోని శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్-1 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లు డ్రైవింగ్ చేయడం, ట్రిపుల్ రైడింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్

# ఉచిత శిక్షణ ఏర్పాట్లను పరిశీలించిన అభిషేక్ రెడ్డి



# హెచ్ఐవీ పరీక్షల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

## షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జయలక్ష్మి ఆకస్మిక తనిఖీ



**షాద్‌నగర్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి):** షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్ (ఐసీటీసీ)ను తెలంగాణ రాష్ట్ర హెచ్ఐవీ/ఎయిడ్స్ కంట్రోల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జయలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబ్‌లో గర్భిణులు, సాధారణ రోగులకు నిర్వహిస్తున్న హెచ్ఐవీ పరీక్షల ప్రక్రియను పరిశీలించారు. ఆసుపత్రికి పరీక్షల కోసం వచ్చే ప్రతి గర్భిణికి హెచ్ఐవీ పరీక్ష తప్పనిసరిగా నిర్వహించాలని డాక్టర్ జయలక్ష్మి సూచించారు. పరీక్షలో పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వారి వివరాలను గోప్యంగా ఉంచాలని, సంబంధిత వ్యక్తికి మాత్రమే సమాచారం అందించాలని తెలిపారు. గర్భిణుల్లో హెచ్ఐవీని ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందిస్తే తల్లి, బిడ్డను ఆరోగ్యంగా కాపాడవచ్చని పేర్కొన్నారు. హెచ్ఐవీ పరీక్షలను నిబంధనల ప్రకారం నిర్వహించడంతో పాటు రిపోర్టులు, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు కచ్చితంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్లను పరీక్షల నిర్వహణ, రిపోర్టుల జారీ విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐసీటీసీ కౌన్సిలర్ శ్యామ్‌తో మాట్లాడి రికార్డులను పరిశీలించారు. నెలవారీ కన్సాలిడేషన్ రిపోర్టులను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. హెచ్ఐవీ పాజిటివ్ వ్యక్తులకు ప్రతినెలా మందులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రిజిస్టర్లను ఆఫ్‌లైన్‌తో పాటు హెచ్ఐఎంఎస్ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లోనూ కచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. మంత్లీ టూర్ రిజిస్టర్‌ను నిర్వహించాలని, అధిక ప్రమాద ప్రాంతాలను గుర్తించి అక్కడ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి హెచ్ఐవీ/ఎయిడ్స్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీలో డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, రంగారెడ్డి జిల్లా హెచ్ఐవీ ప్రోగ్రాం మేనేజర్ నరేందర్, సూపర్‌వైజర్ రమేష్, ఐసీటీసీ కౌన్సిలర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతోనే పట్టణ అభివృద్ధి

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్, ఆగస్టు 7(ప్రజాజ్యోతి):** ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పట్టణ అభివృద్ధిని వేగవంతం చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలపై సమీక్షించారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, రహదారుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సభ్యులతో చర్చించారు. ప్రజల అవసరాలను గుర్తించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు తమ వార్డుల సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురాగా, వాటిపై చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్"తో విద్యార్థుల్లో ట్రాఫిక్ చైతన్యం

## శ్రీ చైతన్య పాఠశాలలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం





**బోయిన్ పల్లి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించి, ట్రాఫిక్ నియమాల పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని అలవరచే లక్ష్యంతో మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం కార్ఖానాలోని శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్-1 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లు డ్రైవింగ్ చేయడం, ట్రిపుల్ రైడింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించడం వంటి చర్యలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్, లేన్ క్రమశిక్షణను పాటించాలని, జీబ్రా క్రాసింగ్ వద్ద పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే 18 సంవత్సరాలు నిండకముందు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని విద్యార్థులకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై పలు సందేహాలను నివృత్తి చేసుకొని, తాము ట్రాఫిక్ నియమాలను పాటించడంతో పాటు తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను కూడా రహదారి భద్రతపై చైతన్యవంతులను చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేస్తున్న ట్రాఫిక్ పోలీసు శాఖను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

# రాజీవ్ గాంధీ నగర్ లో జిహెచ్ఎంసి అనుమతులు లేకుండా అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు

ఈ నిర్మాణాలు అధికారులకు కనబడట్లేదా..?
అధికారుల కనుసనల్లో జరుగుతుందా..?

అక్రమ నిర్మాణాలకు అండగా టౌన్ ప్లానింగ్ అధికారులు వత్తాసు పలుకుతున్నారా..?

ఒక్కో అదనపు అంతస్తుకు ఒక రేటు...
ఇవ్వకపోతే కూల్చివేతలు

అవినీతి సామ్రాజ్యంగా మారిన ఆల్విన్ కాలనీ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు



**కూకట్ పల్లి, అగస్ట్ 07 (ప్రజా జ్యోతి) :** ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్న అధికారులు మాత్రం మౌనం పాటిస్తున్నారు. ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా వెలుస్తున్న అధికారుల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి..? అధికారుల వైఫల్యమా..? లేదా నిర్మాణదారుడు వద్ద నుండి అమ్యామ్యాలు తీసుకొని అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్నారా...? అధికారులు అవినీతికి పాల్పడితే వారిపై ఓ కన్నేసి వారి ఆట కట్టించాల్సిన విజిలెన్స్ అధికారులు అవినీతి సిబ్బందితో జతకట్టారేమో అని అంటున్నారు. అధికారులు మారిన, సిబ్బంది మారిన, టౌన్ ప్లానింగ్ విభాగంలో మాత్రం అక్రమ దందాపర్వం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతుంది. అదను ఉన్నప్పుడే దొరికినంత దోచుకో దోచుకుంది దాచుకో అన్నట్టుగా ఒక్కో అదనపు ఫ్లోర్ కు ఒక్కో రేటు నిర్ణయించి అక్రమ నిర్మాణాలకు అండగా ఉంటున్న అధికారులు చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారు. విజిలెన్స్ అధికారులు సైతం అవినీతికి పాల్పడుతున్న వారిపై నిఘా ఉంచి చర్యలు తీసుకోలేకపోతున్నారని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

### అక్రమ నిర్మాణదారులతో బేరసారాలు

ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోగల ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో అక్రమ నిర్మాణదారుడు జిహెచ్ఎంసి నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఏకంగా నాలుగు అంతస్తుల అక్రమ భవన నిర్మాణాన్ని చేపడుతున్నాడు. ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా నిర్మిస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికారులే వత్తాసు పలుకుతున్నారని స్థానిక ప్రజలు గుసగుసలాడుతున్నారు. సదరు నిర్మాణదారులకు ఒక నోటీసు ఇచ్చి తదనంతరం టౌన్ ప్లానింగ్ సిబ్బంది బెరసారాలు చేస్తున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. అలా వచ్చిన ముడుపులలో తిలాపాపం తలా కొంచెం అన్నట్టుగా అధికారులకు అందుతుందని వినికిడి. అక్రమ నిర్మాణదారులకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఒక్కో ఫ్లోర్ కు ఒక్కో రేటు తీసుకుంటున్నారని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు ఈ అక్రమ నిర్మాణాలపై స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# సురారం అంబేద్కర్ భవన్‌లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై సమీక్ష సమావేశం



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 7(ప్రజా జ్యోతి )** సురారం అంబేద్కర్ భవన్‌లో డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో సురారం, షాపూర్‌నగర్, సాయిబాబా నగర్, గాజులరామారం డివిజన్లలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియపై బి ఎల్ ఓ లు, బి ఎల్ ఏ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 293వ జీహెచ్‌ఎంసీ సురారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి. శ్రీశైలం యాదవ్ హాజరై ఓటరు ధృవీకరణ, పెండింగ్ దరఖాస్తులు, చిరునామా మార్పులు, డూప్లికేట్ ఓట్లు, మరణించిన మరియు ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిన ఓటర్ల వివరాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేసి, ప్రతి అర్హుడైన ఓటరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. అలాగే ప్రజలు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి, అవసరమైతే సవరణలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రగతి నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 7(ప్రజా జ్యోతి)** 276వ డివిజన్ ప్రగతి నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (తాతిరెడ్డి) పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని, శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, స్టేట్ మాజీ జనరల్ సెక్రటరీ షేక్ రఫియా బేగం, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, వరగాని వాసు, సురేందర్ యాదవ్, రమేష్, రఫత్, ఆలేటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కార మార్గం కోసం కృషి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 7(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు, అభిమానులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.. అదే విధంగా పలు శుభ కార్యక్రమాలలో, బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలని పలువురూ ఆహ్వానించారు..

## లోకేష్ పొగడ్తల వెనుక కథ ఏంటీ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం అత్యంత ఆసక్తికరమైన అంశం.. మంత్రి, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై కురిపిస్తున్న ప్రశంసల వర్షం. మైక్ దొరికినా, డిజిటల్ వేదికలైనా సరే.. అక్కడ స్పేస్ లేకపోయినా సరే.. స్పేస్ సృష్టించుకుని మరీ పవన్‌పై లోకేష్ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే, ఈ పరిణామంపై తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సోషల్ మీడియా కార్యకర్తల్లో అంతర్గతంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. సొంత పార్టీ కార్యకర్తలు తమ ఉనికి కోసం పోరాడుతుంటే, నేత మాత్రం మిత్రపక్ష నాయకుడికి ఈ స్థాయిలో ప్రాధాన్యం ఇవ్వడం ఏమిటనే చర్చ నడుస్తోందిఈ అసంతృప్తి వెనుక ప్రధానంగా సోషల్ మీడియా పంచాయతీలు అతిపెద్ద కారణంగా కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా డిజిటల్ స్పేస్‌లో టీడీపీ, జనసేన సోషల్ మీడియా సైన్యాల మధ్య నిరంతరం తీవ్రమైన వార్ నడుస్తూనే ఉంటుంది. ఒక పార్టీ పోస్ట్‌లకు మరొక పార్టీ కౌంటర్లు ఇస్తూ, క్రెడిట్ వార్ నడుపుతుంటారు. సహజంగానే టీడీపీ సోషల్ మీడియా విభాగానికి ఆద్యుడు, మార్గదర్శకుడు నారా లోకేష్ అనే భావన శ్రేణుల్లో బలంగా ఉంది. తాము సైబర్ యుద్ధం చేస్తుంటే, తమ నాయకుడే పవన్ కల్యాణ్‌ను అభినందిస్తూ పోస్టులు పెట్టడం, ఆయనను అనవసరంగా హైలైట్ చేస్తున్నారని భావించే కొంతమంది సోషల్ మీడియా శ్రేణులు నిరాశకు గురవుతున్నాయి.అయితే, సోషల్ మీడియా విభేదాలకు విరుద్ధంగా నారా లోకేష్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న దాడి, సైబర్ యుద్ధాల వెనుక తన ప్రమేయం లేదని, కూటమి ఐక్యతకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేయడమే

# మల్కారం సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో రసభస

సహకార సంఘంలో జరిగిన అక్రమాలపై నిలదీసిన రైతులు


నిధుల అక్రమాలపై విచారణ జరుగుతుంది

ప్రతి రైతుకు న్యాయం చేస్తాం

రైతులకు ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలి

మల్కారం సహకార సంఘం చైర్మన్ మేకల ప్రభు సాగర్





**రాజేంద్రనగర్, ఆగష్టు 07 (ప్రజా జ్యోతి)** నిధుల అక్రమాలపై విచారణ జరుగుతుందని మల్కారం సహకార సంఘం చైర్మన్ మేకల ప్రభు సాగర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మల్కారం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మేకల ప్రభు సాగర్ అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశం లో సహకార సంఘంలో జరిగిన నిధుల అక్రమ అలపై రైతులు నిలదీయడంతో సభ రసభసగా మారింది. గత పాలకమండలి చైర్మన్ 17.50 లక్షల నిధులు అక్రమాలకు పాల్పడ్డారని సంఘానికి సంబంధించిన కార్యాలయం షెడ్ల నిర్మాణంలో లక్షల రూపాయలు దోచుకున్నారంటూ రైతులు సర్వసభ్య సమావేశంలో లేవనెత్తారు. దీనిలో ప్రస్తుత సహకార సంఘం చైర్మన్ మేకల ప్రభు సాగర్ కలుగజేసుకుని బ్యాంకులో జరిగిన నిధుల అక్రమాలపై పై అధికారులకు గత సంవత్సరం క్రితమే ఫిర్యాదు చేయడం జరిగిందని, దానిపై పూర్తిస్థాయిలో విచారణ కొనసాగుతుందన్నారు. నిధుల ప్రమాద పాల్పడ్డ వారు ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. నిధులు రికవరీ చేసి రైతులకు న్యాయం చేస్తామన్నారు. మన సహకార సంఘం 66వ వార్షిక మహాజన సభ జరుపుకున్నందుకు తనకెంతో సంతోషంగా ఉందన్నారు. నూతన పాలకవర్గం ఎన్నికైన రోజు నుండి నేటి వరకు పాలకవర్గ సభ్యులందరూ తమ సంఘం అభివృద్ధికై ఎంతో పట్టుదలతో ముందుకు వచ్చి చక్కటి సహాయ సహకారాలు అందజేశారు అన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పరిసర ప్రాంతాల ప్రజల అవసరాలను అనుగుణంగా మన సంఘంలో రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక, మధ్య కాలిక, రుణాలతో పాటు బంగారు ఆభరణాలపై రుణాలు, రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులతో పాటు బ్యాంకింగ్ సౌకర్యం లాకర్ సదుపాయాలు ఏర్పాటు చేసి మీ అందరి సేవకు సిద్ధంగా ఉన్నామన్నారు. తాను చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన ఏడాది లోపే 55 లక్షల నిధులు మిగులు బడ్జెట్ తీసుకువచ్చామన్నారు. సహకార సంఘంలో సీఈఓ పాటు బ్యాంకు సిబ్బంది ఎవరైనా రైతులకు ఇబ్బంది పెడితే తను దృష్టికి తీసుకురావాలన్నారు. తాము రైతుల అభివృద్ధి కొరకు వారికి సహాయ సహకారాలు అందించేందుకు ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రర్లు రఘు, శ్రీకాంత్, మల్కారం సహకార సంఘం మేనేజర్ రూబిక, సీఈవో సురేందర్, పాలకవర్గ సభ్యులు రవికాంత్ రెడ్డి, లక్ష్మీ కృష్ణారెడ్డి, బాలరాజు గౌడ్, శంకరయ్య, హెరే కార్ శివాజీ, రెడ్యా, వాజిద్ ఖాన్, సర్పంచులు బిక్షపతి రెడ్డి, కోటేశ్వర్ గౌడ్, గడ్డం శేఖర్ యాదవ్, రామ్ గోపాల్, బిక్షపతి, లక్ష్మీ లింగం, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చింతల్ సంజీవయ్య నగర్‌లో శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి 9వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ఆగష్టు 7(ప్రజా జ్యోతి )** చింతల్‌లోని సంజీవయ్య నగర్‌లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయం 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయ కమిటీ సభ్యుడు విజయ్ గుప్తా గడ్డం రాజేందర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాలు స్వాతి రాజేందర్ రెడ్డి, యాదగిరి, పెంటయ్య ముదిరాజ్, సూరా రవీందర్ గౌడ్, విజయేందర్ గుప్తా, ఉమామహేశ్వర్, కృష్ణమ నాయుడు, ఉమేష్, జానయ్య కృష్ణ కుమార్, సిహెచ్ శ్రీనివాస్ గుప్త, కిరణ్ యాదవ్, నాంపల్లి విజయ్, రాజు గుప్తా, రాజమౌళి, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



# మైలార్దేవుపల్లి,కాటేదాన్ డివిజన్‌లలో దేవాలయాల వద్ద పరిశుభ్రత కల్పించాలి

రోడ్ల మరమ్మతులు సీట్ లైట్ ఏర్పాటు చేయాలి

కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్

రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**రాజేంద్రనగర్, ఆగష్టు 07 (ప్రజా జ్యోతి)** మైలార్దేవుపల్లి డివిజన్‌లో దేవాలయాల వద్ద పరిశుభ్రత కల్పించాలని కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ అన్నారు. కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యస్. వెంకటేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డిని కలిసి కాటేదాన్ మరియు మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో వివిధ బస్తీలలోని దేవాలయాల చుట్టూ పిచ్చి మొక్కలు, రోడ్డుపై గుంతలు పడి నీటితో నిండిన రహదారులు, ఈ రోడ్లలో బోనాలు ఎత్తుకునీ మహిళలు పాదాచారులకు ఇబ్బందికరంగా మారుతుందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయాల వద్ద ఎలాంటి గుంతలు, పిచ్చి మొక్కలు లేకుండా చూడాలన్నారు. అదే విధంగా ఎన్నోసార్లు స్ట్రీట్ లైట్లు వెలుగుత లేవని మరమ్మత్తులు చేయాలని, సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదన్నారు. అన్ని కాలనీల లోని వీధుల్లో స్ట్రీట్ లైట్లు రిపేరు చేయించి కొత్త వాటిని మంజూరు చేయగలరని కోరారు. అదేవిధంగా అభివృద్ధి పనుల పేరుతో పలు బస్తీలలో రోడ్డును తోవడంతో నోరు తెచుకున్న మ్యాన్ హోల్లు ప్రమాదకరంగా మారాయి అన్నారు వాటిని పూర్తయ్యే విధంగా చూడాలని అన్నారు. కాటేదాన్, మైలార్దేవుపల్లి డివిజన్ల పరిధిలోని పలు దేవాలయాల వద్ద కొత్తగా మీది దీపాలు ఏర్పాటు చేసి పరిసరాల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేటట్టు చూడాలని కోరమన్నారు. దానికి అనుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ఈ పనులన్నీ తొందరగా కంప్లీట్ చేయాలని ఈ పనులకు సంబంధించిన అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, బంగారయ్య, అశోక్, శశి, వెంకటరమణ, భాస్కర్, సురేష్, మోహన్, సింహాచలం, మహేందర్, నిఖిల్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి గాజులరామారం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**కుత్బుల్లాపూర్, ఆగష్టు 7(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఉమ్మడి గాజులరామారం డివిజన్ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు సాయినాథ్ నేత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంఘం ముఖ్య సలహాదారులు, జీహెచ్ఎంసీ 129 సూరారం డివిజన్ మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ చేనేత రంగం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. చేనేత రంగాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందించాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత కార్మికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. చేనేత వస్త్రాల ప్రత్యేకత, వాటి గొప్పతనాన్ని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గాజులరామారం పద్మశాలి సేవా సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ మచందర్, ప్రధాన కార్యదర్శి సారంగి అశోక్, ఉపాధ్యక్షులు బద్రి, ఆవిడపు సతీష్, కార్యదర్శులు మోకుల శంకర్, గోంటెల శ్రీనివాస్, కుల పెద్దలు ఆంజనేయులు, దామోదర్, ఈశ్వర్ ప్రసాద్, సాయి కిరణ్, దేవరపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

రాజేంద్రనగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి





**రాజేంద్రనగర్, ఆగష్టు 07 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఉన్న ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు) గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఐఏఎస్ శుక్రవారం సందర్శించారు. సాధారణ పరిశీలన కార్యక్రమంలో భాగంగా ఈవీఎం గోడౌన్‌ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన కలెక్టర్, గోడౌన్‌కు ఏర్పాటు చేసిన సీళ్లను పరిశీలించారు. అలాగే బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ యంత్రాలు మరియు ఇతర ఎన్నికల సామగ్రిని భద్రపరిచిన విధానాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం ఈవీఎం గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేసి, ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తహశీల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న ాx= ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ తహశీల్దార్, వేర్‌హౌస్ ఇన్‌చార్జి రాములు, ఎన్నికల విభాగం అధికారులు రవీంద్ర గుప్తా, పోలీసు అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు





**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 07(ప్రజాజ్యోతి)** హయత్‌నగర్ వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్డ్ అండ్ డీడ్ సీఈఓ ఎబినేజర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని,వాటి సాధనకు నిరంతరం శ్రమించాలని సూచించారు.క్రమశిక్షణ, పట్టుదల,నైతిక విలువలను అలవర్చుకుంటే విద్యతో పాటు జీవితంలోనూ విజయాలను సాధించవచ్చని పేర్కొన్నారు.వేడుకల్లో ప్రథమ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కలిపి సుమారు 500 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు.సీనియర్ విద్యార్థులు నిర్వహించిన ఆటలు,పాటలు, నృత్యాలు,వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులను అలరించాయి.ప్రథమ సంవత్సరం విద్యార్థులను సీనియర్లు ఆప్యాయంగా ఆహ్వానిస్తూ కళాశాల కుటుంబంలోకి సాదరంగా స్వాగతం పలికారు.కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సునీత వినయ్ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.పాస్టర్ శాంతకుమార్,సీనియర్ లెక్చరర్ చల్లమల్ల వెంకటరమణరెడ్డి, వార్డెన్లు రమేష్,శిరీష, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల సందడి, సాంస్కృతిక కార్యక్రమాలతో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది.

# సురక్షిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: సీపీ బి. సుమతి

'మీ సురక్ష--సహచరి' కార్యక్రమంలో మహిళలకు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన



**బోయినపల్లి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):** మహిళల భద్రత, సాధికారతే లక్ష్యంగా మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ చేపట్టిన "మీ సురక్ష--సహచరి" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ పిలుపునిచ్చారు.బోయినపల్లిలోని భాగ్యశ్రీ గార్డెన్లో బోయినపల్లి పోలీసుల ఆధ్వర్యంలో, ఏసీపీ గోపాలకృష్ణమూర్తి, ఇన్‌స్పెక్టర్ తిరుపతి రాజు పర్యవేక్షణలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి సీపీ బి. సుమతి ముఖ్య అతిథిగా, డీసీపీ శ్రీధర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సీపీ సుమతి మాట్లాడుతూ మహిళల భద్రత, సైబర్ మోసాల నివారణ, ఆన్‌లైన్ నేరాలపై అప్రమత్తత, ఈవ్‌టీజింగ్ నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు వంటి అంశాలపై మహిళలకు సమగ్ర అవగాహన కల్పించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను కమ్యూనిటీ సేఫ్టీ అంబాసిడర్లుగా తీర్చిదిద్ది సమాజంలో భద్రతా చైతన్యం పెంచడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని, అత్యవసర సహాయం కోసం 100 లేదా 112, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్‌ను వినియోగించాలని సూచించారు.అనుమానాస్పద సంఘటనలు, నేరాలకు సంబంధించిన సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్వయం సహాయక సంఘాల మహిళలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మియాపూర్ డివిజన్ పరిధిలో సర్ ఓటర్ల సవరణ ప్రక్రియను పరిశీలన

## ముద్దంగుల తిరుపతి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ సెక్రెటరీ





**శేరిలింగంపల్లి,ఆగస్టు 07 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ ఓటరు క్రమబద్ధీకరణ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం ఉమ్మడి మియాపూర్ డివిజన్ల పరిధిలోని ప్రశాంత్ నగర్ కమిటీ హాల్,ఎం.ఎ నగర్ కమిటీ హాల్, జనప్రియ వెస్ట్ సిటీ కమిటీ హాల్,బికే ఎంక్లేవ్ కమిటీ హాల్, మయూరి నగర్ వార్డ్ ఆఫీస్,మియాపూర్ న్యూ కాలనీ వినాయక మండపం పలు కాలనీ ప్రాంతాలలో సర్ జరుగుతున్న ఓటరు ఎన్రోల్మెంట్ యొక్క పురోగతిని పరిశీలన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు డి సి సి.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ముద్దంగుల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా ముద్దంగుల తిరుపతి మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మంగా చేపడుతున్న సర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అర్వత కలిగిన ఓటర్లు తప్పనిసరిగా భాగస్వామి కాగలరని కోరారు బి ఎల్ ఓలు అందజేసే ఎమ్యూనరేషన్ ఫారంలో తమ పూర్తి వివరాలను సక్రమంగా నమోదు చేసి ఓటు హక్కును పరీక్షించుకోవాలని సూచించారు బూత్ లెవల్ అధికారులు సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు అదేవిధంగా ఒక వ్యక్తికి రెండు చోట్ల ఉన్న ఓట్లను గుర్తించి ఒక ఓటును తొలగించి ఒకటే ఓటు ఉండేటట్టు బి ఎల్ వో లు కృషి చేయాలని నకిలీ ఓట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలపేతం చేయాలంటే ప్రతి అర్వత కలిగిన పౌరులు ఓటర్లుగా నమోదు కావడం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి నాయకులు నల్ల సంజీవరెడ్డి,టి పీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు వీరమల్ల వీరేందర్ గౌడ్, ఉయ్యూరు శ్రీదేవి, మాజీ వార్డ్ కమిటీ మెంబర్ వీరమల్ల సంగీత వీరేందర్ గౌడ్,రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి మన్నె నరేందర్ ముదిరాజ్, మియాపూర్ డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అజయ్ కుమార్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,కాలనీ వాసులు సామి రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి,సైని రెడ్డి, మోహన్ రెడ్డి, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10వ తేదీన జరిగే జైలు బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర స్వామి

## నార్సింగి లేబర్ అడ్డా వద్ద కరపత్రాన్ని విడుదల చేసిన నాయకులు



**రాజేంద్రనగర్, ఆగష్టు 07 (ప్రజా జ్యోతి)** ఆగస్టు 10వ తేదీన జరిగే జైలు బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి అని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర స్వామి పిలుపునిచ్చారు.

జ×ఖ, ౼×ఖూ, ౼×ూఔఖ సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 10న జరగబోయే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నార్సింగి లేబర్ అడ్డా దగ్గర వీరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి (సిఐటియు) భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర స్వామి ముఖ్య అతిథిగా హాజరై కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగ్లేయుల పరిపాలన నుండి పోరాడి సాధించుకున్న చట్టాలను అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ గా కుదించి కార్మికుల హక్కులను కాల రాస్తున్నదని అన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి పథకం పేరుని మార్చి వి బి జి రామ్ జీ అని పేరు పెట్టి పరోక్షంగా మతాన్ని ప్రోత్సహిస్తుంది. వ్యవసాయ రంగంపై ప్రభావం చూపే విత్తన సవరణ చట్టాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధమవుతోంది, అలాగే 2025 విద్యుత్ సవరణ చట్టం తీసుకువచ్చి స్మార్ట్ మీటర్ల పేరుతో దేశ ప్రజలను అంధకారంలోకి నెట్టి ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ సూక్తితో తిరుగుబాటు తప్పదని కేంద్ర ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేసి మన హక్కులను దేశ ప్రజల భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందన్నారు. కుల మతాలను రెచ్చగొట్టి పెంచి పోషిస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పోరాటాలు తప్పవని, మన దేశాన్ని 200 సంవత్సరాలు పరిపాలించిన బ్రిటిష్ వాళ్ళపై తిరుగుబాటు చేసి దేశానికి స్వాతంత్రం తెచ్చుకున్న మనం, అదే స్ఫూర్తితో మతతత్వ పార్టీ అయినా నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని నడ్డి విరిచే విధంగా పోరాటం చేయాలని ఆగస్టు 10వ తేదీన జరగబోయే జైల్ బరో కార్యక్రమానికి కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా కమిటీ సభ్యురాలు కవిత,కాళి మందిర్ అడ్డా యూనియన్ అధ్యక్షుడు,కార్యదర్శి వెంకటయ్య, రాజు, వెంకట్, కురుమూర్తి, పెంటయ్య, రవికుమార్, జనార్ధన్ రెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఎ

# భారతదేశంలోని ప్రతిష్టాత్మక నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సభ్యురాలిగా డాక్టర్ బి. నిర్మల ఎంపిక




**రాజేంద్రనగర్, ఆగష్టు 07 (ప్రజా జ్యోతి)** వ్యవసాయ మరియు వృక్ష శాస్త్రాలకు ఆమె చేసిన విశేష కృషికి గుర్తింపుగా, ఐసీఏఆర్-ఎన్ఏఏఆర్ఎం లో ప్రిన్సిపల్ సైంటిస్ట్‌గా ఉన్న డాక్టర్ బి. నిర్మల, భారతదేశంలోని ప్రతిష్టాత్మక నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సభ్యురాలిగా ఎంపికయ్యారు. 1930లో స్థాపించబడిన ఎన్ఏఎస్ఐ భారతదేశపు అత్యంత పురాతన విజ్ఞాన అకాడమీ. ఇది విజ్ఞాన, సాంకేతిక రంగాలను ప్రోత్సహించడానికి, శాస్త్రీయ సమాచార మార్పిడికి మరియు పరిశోధనల వ్యాప్తికి ఒక జాతీయ వేదికను అందించడానికి అంకితమై ఉంది. భారత ప్రభుత్వ విజ్ఞాన ం సాంకేతిక శాఖ మద్దతుతో, ఎన్ఏఎస్ఐ శాస్త్రీయ చర్చలు, ప్రచురణలు మరియు విజ్ఞాన-సమాజ కార్యక్రమాలను కూడా చేపడుతుంది. 2007 వ్యవసాయ పరిశోధన సేవా బ్యాచ్‌కు చెందిన డాక్టర్ నిర్మల, గతంలో హైదరాబాద్‌లోని ఐసీఏఆర్--ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్‌లో పనిచేశారు. ఆమె 15 పరిశోధన ప్రాజెక్టులకు నాయకత్వం వహించడంతో పాటు, భారతదేశంలోని ప్రధాన వరి పండించే ప్రాంతాలలో విస్తృతమైన క్షేత్ర పరిశోధనను చేపట్టారు. ఆమె చేసిన పాండిత్యపరమైన కృషిలో పీర్-రివ్యూడ్ జర్నల్స్‌లో ప్రచురితమైన 88 పరిశోధనా పత్రాలు, 23 సాంకేతిక వ్యాసాలు, 14 పుస్తకాలు, 33 పుస్తక అధ్యాయాలు, ఏడు సాంకేతిక బులెటిన్‌లు మరియు 22 శిక్షణా మాన్యువల్‌లు ఉన్నాయి. సాంకేతిక పరిజ్ఞాన వ్యాప్తి కార్యక్రమాలకు ప్రధాన పరిశోధకురాలిగా, ఆమె దేశవ్యాప్తంగా 12,468 క్షేత్రస్థాయి ప్రదర్శనలను సమన్వయం చేసి, మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగాన్ని ప్రోత్సహించారు మరియు రైతులు సాగు ఖర్చులను తగ్గించుకోవడంలో సహాయపడ్డారు. ఆమె 65 శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహించి, 14 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు ముగ్గురు డాక్టరేట్ విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు. డాక్టర్ నిర్మల ఉత్తమ పరిశోధనా పత్రానికి డాక్టర్ ఆర్. టి. దోషి అవార్డు, సొసైటీ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ నుండి యంగ్ సైంటిస్ట్ అవార్డు మరియు తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ నుండి ఫెలో/అసోసియేట్ ఫెలో గుర్తింపుతో సహా పలు గౌరవాలను అందుకున్నారు. ఆమె మొబిలైజేషన్ సొసైటీలో ఫెలోగా కూడా ఉన్నారు.

# పరిశుభ్రమైన వార్డులే మా లక్ష్యం

## మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి

## 14వ వార్డులో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

**చేవెళ్ల, ఆగస్టు 7(ప్రజా జ్యోతి):** ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా పరిశుభ్రమైన వార్డులే లక్ష్యంగా మున్సిపాలిటీ పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రజల ఫిర్యాదుకు వెంటనే స్పందించి శుక్రవారం 14వ వార్డులో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించి శిథిలావస్థకు చేరిన మట్టి ఇండ్లను తొలగించడంతో పాటు పిచ్చిమొక్కలను నిర్మూలించారు. చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి 14 వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా మల్లెల అంతమ్మ, బేగరి జంగయ్య ఇళ్ల ముందు ఉన్న శిథిల మట్టి ఇండ్లను కూల్చివేసి, పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఇళ్ల మధ్యలో పెరిగిన పొదల కారణంగా పాములు, పందులు, కుక్కలు సంచరిస్తుండటంతో పాటు దోమల బెడద పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక పరిశుభ్రత చర్యలు చేపట్టి చెత్తా చెదారాన్ని తొలగించింది. ఈ సందర్భంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీకి సహకరించాలని చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి సూచించారు.



# జవహర్ నగర్ బ్రిడ్జి వద్ద కుంగిన రోడ్డును పరిశీలించిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, ఆగస్ట్ 07 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభనా కాలనీ--జవహర్ నగర్ కాలనీలను కలిపే బ్రిడ్జి ప్రారంభ భాగంలో రోడ్డు కుంగిపోవడంతో స్థానికులు మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన సతీష్ గౌడ్ మున్సిపల్ అధికారులను అప్రమత్తం చేసి, ప్రమాదాలు జరగకుండా కుంగిన ప్రాంతంలో వెంటనే బారికేడ్లు ఏర్పాటు చేయించారు. శుక్రవారం ఉదయం ఎంఎంసీ ఫతేనగర్ ఏఈ వరుణ్ దేవ్‌తో కలిసి కుంగిన ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన, తాత్కాలికంగా వెట్ మిక్స్ వేసి రోడ్డు మరింత కుంగిపోకుండా చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే బ్రిడ్జి నిర్మాణాన్ని సాంకేతికంగా పరిశీలించి, అవసరమైతే కొత్త కల్వర్టు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేస్తామని వెల్లడించారు. ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని, సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కంచి భిక్షపతి, జవహర్ నగర్ అధ్యక్షుడు కుక్కల రాము, ముదిరాజ్ శేఖర్, గట్ల సురేందర్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వృద్ధ మహిళ అదృశ్యం



**కూకట్ పల్లి, అగస్ట్ 07 (ప్రజా జ్యోతి) :** ఓ వృద్ధ మహిళ అదృష్టమైన సంఘటన సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, లింగంపల్లి బుచ్చక్క (70) గత 20 రోజులుగా తన మేనల్లుడు ఇంట్లో ఉంటున్నారు. కొంతకాలంగా ఆమె మానసిక ఆరోగ్యం సరిగా లేకపోవడంతో కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో ఉంచినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఆగస్టు 6న మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో కుటుంబ సభ్యులు తమ పనుల్లో నిమగ్నమై ఉండగా, బుచ్చక్క ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయారు. అనంతరం కుటుంబ సభ్యులు సమీప ప్రాంతాలు, బంధువుల ఇళ్లు, ఆమెకు తెలిసిన ఇతర ప్రాంతాల్లో విస్తృతంగా గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. రాత్రంతా, తదుపరి రోజు ఉదయం వరకు కూడా ఎలాంటి సమాచారం దొరకకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. అదృశ్యమైన మహిళ ఎత్తు సుమారు 5 అడుగుల 1 అంగుళం, చర్మవర్ణం ముదురు, తెలుగు మాట్లాడతారు. చివరిసారిగా నీలం రంగు చీర ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. లింగంపల్లి నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మహిళ అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# వేములవాడలో మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రం అదనపు గదుల ప్రారంభోత్సవం ఈ నెల 23న



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 7(ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్ర భవనము అదనపు గదుల ప్రారంభోత్సవం ఈ నెల 23వ తేదీన జరగనుంది. ఈ కార్యక్రమానికి పార్టీ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బూరుగు లక్ష్మీనారాయణ , బురుగుబాబు సత్యనారాయణ , మేడ్చల్ జిల్లా యూత్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ సాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ప్రయోజనాలే లక్ష్యంగా ధోవల్

**న్యూఢిల్లీ :** అజిత్ ధోవల్.. జాతీయ భద్రతా సలహాదారు. భారత గూఢచార వ్యవస్థ ఇన్‌చార్జి. దేశ రక్షణే ధ్యేయంగా తన సర్వస్వం త్యాగం చేస్తున్నారు. ఎలాంటి ఆర్భాటాలు, ప్రచారం లేకుండా తన పని తాను చేసుకుపోతుంటారు. తాజాగా అజిత్ ధోవల్ గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఆయన పాత్రను మరోసారి స్పష్టం చేస్తున్నాయి. ఇవి కేవలం ప్రశంసలు కాకుండా, నిర్ణయాలు తీసుకునే స్థాయిలో ధోవల్‌పై ఉన్న విశ్వాసాన్ని, ఆయన పని తీరును ప్రతిబింబిస్తున్నాయి.అమిత్ షా 2014లో తన చీఫ్ సెక్రెటరీగా కూడా మొదటగా అజిత్ ధోవల్‌ను నియమించాలని భావించినట్లు తెలిపారు. ఇది ధోవల్‌పై ఉన్న అత్యధిక విశ్వాసాన్ని సూచిస్తుంది. సాధారణంగా చీఫ్ సెక్రెటరీ పదవి పరిపాలనా నైపుణ్యానికి సంబంధించినది. అయినా భద్రతా, గూఢచార రంగంలో అనుభవం ఉన్న వ్యక్తిని అలా పరిగణించడం, ఆయన సామర్థ్యం పరిపాలనా స్థాయిలోనూ విలువైనదిగా భావించబడిందని అర్థమవుతుంది.గుజరాత్‌లో వరుస బాంబు పేలుళ్లు జరిగిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షాను పిలిచి అజిత్ ధోవల్‌ను రప్పించాలని ఆదేశించారు. కేవలం పేలుళ్లపై ఉపరితల విచారణ చేయకుండా, ఘటన వెనుక ఉన్న మూల కారణాలు, నెట్‌వర్క్‌లను గుర్తించాలని సూచించారు. ధోవల్ గుజరాత్‌కు వచ్చిన తర్వాత జరిగిన దర్యాప్తులో గుజరాత్ పేలుళ్లకు సంబంధించిన వారితోపాటు సీరియల్ బాంబ్ బ్లాస్ట్‌లకు కారకులను కూడా పట్టుకోగలిగారు. ఇది ఆయన పని తీరులోని లోతైన విశ్లేషణ, సమన్వయ సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. సాధారణ పోలీసు విచారణ స్థాయిని మించి, బహుళ కేసుల మధ్య సంబంధాలను ఏర్పరచి ఫలితాలు

# ఓటరు జాబితా సవరణ-సర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి,ఆగస్టు 07 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ-సర్ కార్యక్రమం పై జరిగిన అవగాహన కార్యక్రమం లో తాజా మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,హమీద్ పటేల్,నార్నె శ్రీనివాస రావు,ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,సీనియర్ నాయకులతో కలిసి సమీక్షా సమావేశం జరిపిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... ప్రతిష్ఠాత్మకంగా మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-సర్ లో భాగంగా ప్రతీ ఒక్కరు తమ వివరాలను ఎన్యుమరేషన్ పత్రంలో పూర్తి వివరాలు నింపి,సంతకం చేసి బిఎల్ ఓ లకు అందచేయాలని,ఆగస్టు 10 వ తేదీ చివరి తేదీ అని,నింపిన ఎన్యూమరేషన్ పత్రం ను బిఎల్ ఓ కు తప్పనిసరిగా అందచేయాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.సర్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని,ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని,చివరి రోజులు చాలా కీలకం అని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ప్రత్యేక దృష్టి పెట్టి ,సమిష్టి కృషి తో అత్యధిక శాతం గా నమోదు అయ్యేలా కృషి చేయాలని,ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని బాగా కష్టపడాలి అని నాయకులకు,ప్రజలకు వారధిగా నిలవాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు. సర్ లో ప్రతి దశను స్పష్టంగా తెలుసుకొని సరైన వివరాలతో మీ ఫారమ్‌ను పూర్తి చేయాలని.ఏవైనా సందేహాలుంటే మీ బూత్ లెవల్ ఆఫీసర్లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఓటరు జాబితా సవరణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా,ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, వేగవంతంగా పనులను పూర్తి చేయాలని పిఎసి చైర్మన్ గాంధీ అధికారులకు సూచించారు.అలాగే ప్రజల్లో అవగాహన కల్పించి,అర్హులైన ప్రతి ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వాములు అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందిని పిఎసి చైర్మన్ గాంధీ అభినందించారు.రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన గొప్ప ప్రజాస్వామ్య దేశం మనది అని,ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు అమూల్యమైనది. ఓటు హక్కు కోల్పోతే ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది.కావున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సర్ కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన ఓటు ను నమోదు చేసుకోవాలని,చివరి తేదీ జూలై 24 వరకు మాత్రమే నేను ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత తో ఓటు హక్కు ను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పిఎస్ చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు మరియు కాలనీ వాసులు , తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణ ఏర్పాట్లను పరిశీలించిన అభిషేక్ రెడ్డి

పోలీస్ ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణకు ఏర్పాట్లు షురూ...

ఈ నెల 9న ప్రారంభం కానున్న దరఖాస్తుల స్వీకరణ...

అభ్యర్థులంతా అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపు...





**ఇబ్రహీంపట్నం ఆగస్టు 7 ప్రజా జ్యోతి:** ఎంఆర్ఆర్ ఫౌండేషన్, "మల్ రెడ్డి యువశక్తి" నేతృత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పోలీస్ ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈ నెల 9న ఆదివారం దరఖాస్తుల స్వీకరణ మొదలుకానున్న నేపథ్యంలో, బైపాస్ రోడ్డులో ఏర్పాటుచేసిన ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మల్ రెడ్డి యువశక్తి సారథి అభిషేక్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. మంచాల రోడ్డులోని భారత్ గార్డెన్ నుంచి సాగర్ రోడ్డు వరకు ఇటీవల ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో నూతనంగా నిర్మించిన బైపాస్ ఎంట్రెన్స్ వద్ద దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరగనుండగా... అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పనపై నాయకులతో చర్చించారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం సజావుగా జరిగేలా కౌంటర్ల ఏర్పాటు, అభ్యర్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, స్వచ్ఛంద కార్యకర్తల నియామకం, పార్కింగ్, తదితర అంశాలపై అభిషేక్ రెడ్డి సమీక్ష నిర్వహించి, నాయకులకు పలు సూచనలు చేశారు. కొనసాగనున్న దరఖాస్తుల స్వీకరణ... పోలీస్ ఉద్యోగ అభ్యర్థులకు ఉచిత శిక్షణకు ఈ నెల 9న దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమై... 15వ తేదీ వరకు కొనసాగుతుందని అభిషేక్ తెలిపారు. అనంతరం, పరిస్థితులను బట్టి పొడిగింపు నిర్ణయం ఉంటుందని చెప్పారు. ఇబ్రహీంపట్నంలోని ప్రజాభవన్ లో 10వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. విజయానికి ముందడుగేయండి... పోలీస్ కావాలనే వారి లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని, తమ వంతు సహకారంగా ఈ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలకు పెరుగుతున్న పోటీ, సిలబస్ ని దృష్టిలో పెట్టుకుని అభ్యర్థులు ప్రిపరేషన్ ప్రారంభించాలని ఆయన సూచించారు. రాజకీయ నిరుద్యోగుల ట్రాప్ లో పడకుండా తల్లిదండ్రుల కలలు సాకారం చేసే దిశగా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఇందుకు తాము అండగా ఉంటామని చెప్పారు. నోటిఫికేషన్, పోస్టుల విషయంలో ఆందోళన చెందకుండా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా, మున్సిపల్ కౌన్సిలర్లు నీళ్ల భాను గౌడ్, దారు రాఘవేందర్, రాందాస్, ఇందూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రశాంత్, మంకాల దాసు, మహిళా నాయకురాలు జయమ్మ, ఏఎంసి వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్, డైరెక్టర్లు తాళ మహేష్ గౌడ్, సుబ్బురు మల్లికా పాండు, మడుపు సాయికుమార్, అయాన్ పటేల్, భరత్ రెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంపిణీ చేయాల్సిన ఇంద్రమ్మ చీరలు వర్క్‌షాప్‌లో నిల్వ

ఎలుకల బారిన పడుతూ ప్రజాధనం వృథా అవుతోందని బీఆర్ఎస్ ఆరోపణ

కంటోన్మెంట్‌లో 10 నెలలుగా మహిళలకు చీరలు పంపిణీ చేయలేదని విమర్శ






**బోయిన్‌పల్లి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):** మహిళలకు పంపిణీ చేయాల్సిన ఇంద్రమ్మ చీరలను కంటోన్మెంట్ ప్రాంతంలో పంపిణీ చేయకుండా నెలల తరబడి వర్క్‌షాప్‌లో నిల్వ ఉంచి, ఎలుకల బారిన పడేలా చేసి ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.బీఆర్ఎస్ నేత క్రిశాంక్ కంటోన్మెంట్ వర్క్‌షాప్‌లో నిల్వ ఉన్న వేలాది ఇంద్రమ్మ చీరలను పరిశీలించి ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.నవంబర్ 2025లో రాష్ట్రంలోని మహిళలకు కోటి ఇంద్రమ్మ చీరలు పంపిణీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఆగస్టు 2026 నాటికీ కంటోన్మెంట్ పరిధిలోని వేలాది మంది మహిళలకు చీరలు అందలేదని విమర్శించారు.మహిళలకు పంపిణీ చేయాల్సిన చీరలను దాదాపు 10 నెలలుగా వర్క్‌షాప్‌లోనే నిల్వ ఉంచడానికి కారణమేంటని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. ప్రజాధనంతో కొనుగోలు చేసిన చీరలను మహిళలకు పంపిణీ చేయకుండా గోదాముల్లో నిల్వ ఉంచడం వల్ల అవి ఎలుకల బారిన పడుతూ నష్టపోతున్నాయని, దీనికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కంటోన్మెంట్‌లో అర్హులైన మహిళలందరికీ వెంటనే ఇంద్రమ్మ చీరలను పంపిణీ చేసి, ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజియన్ ఆధ్వర్యంలో అవుట్‌రీచ్ కార్యక్రమం -- 150 కోట్ల వ్యాపార లక్ష్యం సాధన







హైదరాబాద్, 07 ఆగస్టు 2026: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ రీజియన్ ఆధ్వర్యంలో బాలానగర్‌లోని మీవీజు ణవజవశ్రీశీజూఎవత్ ఉ ఖీuఎఅశ్రీఖ్ఁఅశీఅ జవత్‌తీవలో మీవీజు అవుట్‌రీచ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డా. హిమాన్షు గుప్తా, జనరల్ మేనేజర్ (మీవీజు), సెంట్రల్ ఆఫీస్, శ్రీ ఎం. పిచ్చయ్య, జోనల్ హెడ్, హైదరాబాద్ జోన్, శ్రీ సి.ఎస్.ఎస్. రావు, ఐడీఎస్ఈ, జాయింట్ డైరెక్టర్, మీవీజు ణవజవశ్రీశీజూఎవత్ ఉ ఖీuఎఅశ్రీఖ్ఁఅశీఅ జవత్‌తీవ, బాలానగర్, మరియు శ్రీ గజేంద్ర సింగ్ చౌహాన్, రీజినల్ హెడ్, హైదరాబాద్ రీజియన్ హాజరయ్యారు. డా. హిమాన్షు గుప్తా గారు మాట్లాడుతూ, చీవష-్శీ-ద్ఖుఅఎ (చీదీ) మరియు చీవష-్శీ-జతీవఎత్ (చీజ) వినియోగదారులపై ప్రత్యేక దృష్టి సారించి మీవీజు రుణాల విస్తరణకు కృషి చేయాలని శాఖాధిపతులకు సూచించారు. మీవీజు రుణాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తన పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలతో ప్రత్యక్ష సమావేశాలు నిర్వహించడంతో పాటు, బ్యాంకు ఎంఎస్ఎంఈ ఉత్పత్తులు, పథకాలపై సమగ్ర ప్రజెంటేషన్ నిర్వహించారు. అర్హులైన వినియోగదారులకు చెక్కులు, శాంక్షన్ లెటర్లు, ఇన్-ప్రిన్సిపల్ శాంక్షన్ లెటర్లు అందజేశారు. రుణాల మంజూరులో పారదర్శకత, వేగవంతమైన సేవలు మరియు నిర్ణీత సమయ వ్యవధిలో రుణాల ప్రాసెసింగ్‌కు బ్యాంకు కట్టుబడి ఉందని వినియోగదారులకు వివరించారు. ఈ అవుట్‌రీచ్ కార్యక్రమం ద్వారా ?40 కోట్ల మీవీజు రుణాలు మంజూరు చేయగా, ?60 కోట్ల ఇన్-ప్రిన్సిపల్ శాంక్షన్లు అందజేయబడ్డాయి. అదనంగా ?50 కోట్ల విలువైన కొత్త మీవీజు వ్యాపార అవకాశాలు లభించడంతో మొత్తం ?150 కోట్ల వ్యాపారం నమోదైంది. కార్యక్రమం జరిగిన రోజునే ?25 కోట్ల రుణాలను పంపిణీ చేశారు.

# వాక్ ఫ్రీ 14.1 కి.మీ పరిధిలో 290 ఆక్రమణలను తొలగించిన సీఎంసీ అధికారులు




**శేరిలింగంపల్లి,ఆగస్టు 07 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ ప్రతి వారం నిర్వహిస్తున్న వాక్ ఫ్రీ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ,సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) మూడు జోన్లలో గుర్తించిన ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపు డ్రైవ్ చేపట్టి, రోడ్లు, ఫుట్‌పాత్‌లు మరియు ప్రజా ప్రదేశాలను తిరిగి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకువచ్చింది.ఈ డ్రైవ్‌లో మొత్తం 14.1 కిలోమీటర్ల పరిధిలో 290 ఆక్రమణలను తొలగించారు.జోన్ వారీ వివరాలు... శేరిలింగంపల్లి జోన్ -- 4.7 కి.మీ । 85 ఆక్రమణలు తొలగింపు,నార్సింగి -- 33, అమీన్‌పూర్,17,మియాపూర్, 25, శేరిలింగంపల్లి,10 కూకట్‌పల్లి జోన్, 3.1 కి.మీ 55 ఆక్రమణలు తొలగింపు,మాధాపూర్,14 ఆల్విన్ కాలనీ,14 । కూకట్‌పల్లి,15 । మూసాపేట్, 12,కుత్బుల్లాపూర్ జోన్,6.3 కి.మీ,150 ఆక్రమణలు తొలగింపు,చింతల్,14, జీడిమెట్ల,24, కొంపల్లి, 35 । గాజులరామారం, 20 । నిజాంపేట్, 26 । దుండిగల్,16 మేడ్చల్,15,ఆక్రమణల తొలగింపుతో పాటు,తొలగించిన ప్రాంతాల్లో తిరిగి ఆక్రమణలు జరగకుండా సీఎంసీ బృందాలు నిరంతరం పర్యవేక్షించనున్నాయి.రోడ్లు, ఫుట్‌పాత్‌లు మరియు ప్రజా ప్రదేశాలు ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రజల వినియోగానికి అందుబాటులో ఉండేలా చర్యలు కొనసాగించనున్నాయి.రోడ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమణలు లేకుండా,అందరికీ అందుబాటులో మరియు సురక్షితంగా ఉంచే లక్ష్యంతో వాక్ ఫ్రీ కార్యక్రమాన్ని సైబరాబాద్ వ్యాప్తంగా నిరంతరం కొనసాగించనున్నారు.

# జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా టి.జి.వో నగర శాఖ అధ్యకుడు గండూరి వెంటేశ్వర్లును సన్మానించిన ఎం.బి కృష్ణ యాదవ్



ఈ రోజు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మల్లేపల్లి ఐటీఐలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధ్యక్షుడు ఎం.బి కృష్ణ యాదవ్, టి.జి.వో నగర శాఖ అధ్యకుడు అధ్యకుడు గండూరి వెంటేశ్వర్లును మర్యాదపూర్వకంగా ఆహ్వానించి సన్మానించడం జరిగింది. తెలంగాణ్ రాష్ట్రంలో మన చేనేత సమాజం మరియు చేనేత కార్మికుల కళానైపుణ్యాన్ని గౌరవించాలని మరియు ఈ అమూల్యమైన సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో వారి కృషికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం తమ పూర్తి సహకారం మద్దతు ఇస్తుందని తెలిపారు. ఇట్టి సన్మాన కార్యక్రమంలో టి జి వో హైద్రారాబాద్ జిల్లా బ్రాంచ్ సంయుక్త కార్యదర్శి డాక్టర్ క్రొత్త విద్యాసాగర్, వెంకట్ మరియు ఐటిఐ విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లవి కిడ్జ్ స్కూల్‌లో ఘనంగా బోనాల వేడుకలు




**చేవెళ్ల ఆగస్టు 07(ప్రజా జ్యోతి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను పల్లవి కిడ్జ్ స్కూల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు పోతురాజు, అమ్మవారి వేషధారణల్లో ఆకట్టుకుని, సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చిన్నారులకు పరిచయం చేయడం, వాటి గొప్పతనాన్ని భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బోనాల పండుగ మన సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి కార్యక్రమాల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. చిన్నారుల సంప్రదాయ వేషధారణలు, ఉత్సాహభరితమైన ప్రదర్శనలతో స్కూల్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బరిరా ఖాతూన్, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బోదాసు లక్ష్మీనారాయణ ను పరామార్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఆగస్టు7,(ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో బాధపడుతున్న మల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శ్రీరామ్ నగర్‌లోని వారి నివాసంలో శుక్రవారం పరామర్శించారు.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, వైద్యుల సూచనలు పాటిస్తూ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మహంకాళి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,ఆగస్టు7,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ మెయిన్ రోడ్ లోని శ్రీ మహంకాళి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శుక్రవారం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ గా తెలకాల మోహన్ రెడ్డి గుమ్మిడేల్లి కృష్,మా శెట్టి రాఘవేంద్ర, భాస్కర్ రెడ్డి, తూర్పాటి జంగయ్య, పొట్లూరి వెంకటేష్, కన్యమైన స్వప్న, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ప్రణీత్, ఆలయ కార్య నిర్వహణ అధికారి వీరేశం డివిజన్ అధ్యక్షుడు, ఈగ ఆంజనేయులు ముదిరాజ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘుపతి రెడ్డి,బజాజ్ జగనాథ్ గౌడ్,బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి ఆకిటి ఆగం రెడ్డి,కొంపల్లి బాలరాజ్,లింగంపల్లి రామకృష్ణ, లూకాస్ సుధాకర్ తుమ్మల దేవి రెడ్డి, కోసం రఘునాథరెడ్డి, పాసికంటి నాగరాజ్ ,భూసం రఘునాథరెడ్డి మీనంపెల్లి శ్రీశైలం, మహంకాళి సాయిలు, రామ్ రెడ్డి, జగదీష్ ముదిరాజ్, సాయి, పూజారి హనుమంతు, భాస్కర్, కడప నర్సింగ్, సత్తిరెడ్డి, అన్వర్, బొడిగ మల్లేష్, మహేందర్ రెడ్డి, కిరణ్, మీనంపెల్లి కిషోర్, తుమ్మల రాజేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, సత్తి రెడ్డి,భూత్కూరు రాజు, శ్రీరాములు, కుమ్మ సంఘం నాయకులు, ఆర్య సంఘ నాయకులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,

# దూలపల్లి డివిజన్‌లో రోడ్ల మరమ్మతు పనులు ప్రారంభించిన చింతల సాయికుమార్



**కొంపల్లి ఆగస్టు 7 ప్రజా జ్యోతి** దూలపల్లి డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలకు పరిష్కారం చూపే దిశగా స్థానిక నాయకుడు చింతల సాయికుమార్ ఆధ్వర్యంలో రోడ్ల మరమ్మతు పనులు చేపట్టారు. గుంతలతో ప్రమాదకరంగా మారిన రహదారులను మరమ్మతు చేయించి వాహనదారులు, స్థానిక ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించే చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా చింతల సాయికుమార్ మాట్లాడుతూ, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రోడ్ల మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. స్థానికులు ఈ చర్యను స్వాగతిస్తూ, రహదారుల అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.

# కొనగట్టులో శాఖాంబరీగా భ్రమరాంబ

ఆషాఢం చివరి శుక్రవారం సందర్భంగా విశేష పూజలు

మహిళా భక్తులతో కళకళలాడిన కొనగట్టు



**చేవెళ్ల, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి):** ఆషాఢ మాసం చివరి శుక్రవారం సందర్భంగా చేవెళ్లలోని కొనగట్టు శివాలయంలో కొలువుదీరిన శ్రీ భ్రమరాంబ అమ్మవారు శాఖాంబరీ దేవి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే మహిళా భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో అమ్మవారిని సుందరంగా అలంకరించి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నీలేష్ పాండే పంతులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. శాఖాంబరీ అలంకారంలో అమ్మవారిని దర్శించుకునేందుకు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కుటుంబాల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. ఆలయం భక్తులతో కిక్కిరిసి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# ప్రజాప్రతినిధినన్న గౌరవం లేకుండా దాడికి దిగారు

ఉప సర్పంచ్ నాగరాజు

అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తుంటే దాడి చేస్తారా.?

అసభ్య పదజాలంతో దాడికి పాల్పడ్డారని ఆవేదన

దాడికి దిగిన ముగ్గురిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



**యాచారం, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి):** ప్రజా ప్రతినిధినన్న కనీస గౌరవం లేకుండా అమానుషంగా తనపై దాడికి దిగారని ఉప సర్పంచ్ నాగరాజు చెప్పారు. ధర్మన్నగూడలో అభివృద్ధి పనుల్ని పర్యవేక్షిస్తున్న ఉప సర్పంచ్ పై బండ చెన్నయ్య, శ్రీశైలం, శ్రీనివాస్ అనే ముగ్గురు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. పలువురు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు వద్ద పనుల్ని పర్యవేక్షిస్తుండగా అంతలోనే అక్కడికి చేరుకున్న ముగ్గురు వ్యక్తులు రోడ్డు పనులకు ఆటంకం కలిగిస్తూ ఉప సర్పంచ్ నాగరాజు తో తీవ్ర వాగ్వాదానికి దిగారు. ఒక్కసారిగా ఆయనపై దాడికి దిగడంతో ఉద్రిక్త పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆయనపై భౌతికంగా దాడి చేస్తూనే అసభ్య పదజాలంతో దూషణకు దిగారు. అనంతరం నాగరాజు మాట్లాడారు. అభివృద్ధి పనులు పర్యవేక్షిస్తుంటే పనులను అడ్డుకుంటూ దాడులకు దిగారని తన ఆవేదన వెలిబుచ్చారు. పనులు అడ్డుకుంటే అభివృద్ధి కుంటుపడుతుందని కోరారు. తనపై దాడులకు దిగిన ముగ్గురిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యాచారం పీఎస్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఫీజుల బకాయి.. బీజేపీ లడాయి!

పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

చేవెళ్లలో బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన



**చేవెళ్ల, ఆగస్టు 7(ప్రజా జ్యోతి):** బీజేపీ యువ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్ పిలుపు మేరకు చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని వివేకానంద జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలల్లో శుక్రవారం బీజేవైఎం ఆధ్వర్యంలో 'ఫీజుల బకాయి--బీజేపీ లడాయి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు రూ. 15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో 40 లక్షల మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థుల ఉన్నత విద్యకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ యువ మోర్చా పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు పురుషోత్తం రెడ్డి, బండారి చంద్రశేఖర్ రెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎర్రవల్లి అశోక్, అల్లాడ అభిషేక్ రెడ్డి, వడ్డే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పరామం కల్చరల్ ప్రోగ్రామ్స్

హ్యాండ్లూమ్ ఎక్సపోజ్ 2026





**ఉప్పల్,ఆగస్టు7,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ మినీ శిల్పారామం లో హ్యాండ్లూమ్ ఎక్స్పో సందర్భంగా శుక్రవారం వినయ్ కుమార్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. జా జయ స్వామిన్, మూషిక వాహన, వినరో భాగ్యము, రాజీవ్ నేత్రాయ, వన్దే వసుదేవం, గోవర్ధన గిరి ధర నృత్య రూపకం ని కళాకారులూ ప్రజ్ఞ, అక్షయ, కావ్యఞ్జలి, తనిష్క, ఆర్తి, సద్విని, హంసిని, శాన్వి, మనోజ్ఞ, ప్రేమ, లక్ష్మి, మేఘన,నవ్య, జాహ్నవి, రిత్విక, లిషిత, మహిమాన్విత, ఐశ్వయ, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ప్రతీక బోనాలు

శ్రీ సాయి చైతన్య ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి

శ్రీ సాయి చైతన్య ఉన్నత పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు





**చేవెళ్ల, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** చేవెళ్లలోని శ్రీ సాయి చైతన్య ఉన్నత పాఠశాలలో బోనాల పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోతురాజుల వేషధారణలో చేసిన విన్యాసాలు, అమ్మవారి వేషధారణలు, బోనాలతో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. విద్యార్థులకు మన సంస్కృతి, ఆచార వ్యవహారాలపై అవగాహన కల్పించి, వాటి గొప్పతనాన్ని భావితరాలకు అందించడం విద్యాసంస్థల బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారుల్లో సంప్రదాయాల పట్ల గౌరవం, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని అన్నారు.బోనాల సందడితో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడిగా గిరి వర్ధన్ రెడ్డి నియామకం

మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ నర్వ పవన్



**?కూకట్ పల్లి, ఆగస్ట్ 07 (ప్రజా జ్యోతి) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిజేపీ నూతన అధ్యక్షులుగా నియమితులైన గిరి వర్ధన్ రెడ్డి ని జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ నర్వ పవన్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిని నర్వ పవన్ కుమార్ శాలువా కప్పి, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన అధ్యక్షులు గిరి వర్ధన్ రెడ్డి నేతృత్వంలో బిజెపి జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం అవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ విధానాలను, ప్రజా సమస్యలపై పోరాటాలను డిజిటల్ మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి బిజెపి ఐటీ సెల్ పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో మాధవరం కాంతారావు, బాచుపల్లి మాజీ కార్పొరేటర్ సుబ్బారావు, కూకట్‌పల్లి ఓబీసీ కన్వీనర్ వినోద్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా అధ్యక్షుడికి అభినందనలు తెలియజేశారు.?

# ఎస్సీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

చిలుక నగర్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ మాస



**ఉప్పల్,ఆగస్టు7,(ప్రజాజ్యోతి):** ఎన్నికల సమయంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమం కోసం ప్రకటించిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా అమలు చేయాలని బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సేవా సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శేఖర్ మాస డిమాండ్ చేశారు. దళిత బంధు, ఎస్సీ కార్పొరేషన్ నిధులు, ఎస్సీ యువతకు బైకులు, ఆటోలు వంటి ఉపాధి పథకాలపై చేసిన హామీలను వెంటనే అమలు చేసి, ఎస్సీల అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చడం ప్రజాస్వామ్య బాధ్యత అని పేర్కొన్నారు. ఎస్సీల సంక్షేమానికి సంబంధించిన అన్ని పథకాలను పారదర్శకంగా అమలు చేసి, సామాజిక న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# బోనాల వేళ మందుబాబులకు నిరాశ

సైబరాబాద్ పరిధిలో వైన్ షాపులు బార్లు బంద్




**శేరిలింగంపల్లి,ఆగస్టు 07 (ప్రజాజ్యోతి):** బోనాల పండుగను పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మద్యం దుకాణాలను తాత్కాలికంగా మూసివేయాలని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేశ్ ఆదేశాలు జారీ చేశారు.పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,శాంతిభద్రతలను పరిరక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ చట్టం-1968లోని సెక్షన్ 20 ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ ఉత్తర్వుల ప్రకారం ఆగస్టు తొమ్మిదో తేదీన ఉదయం10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు కూకట్‌పల్లి, అల్లాపూర్,రాయదుర్గం, జీడిమెట్ల, మేడ్చల్, చందానగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వైన్ షాపులు,కల్లు కాంపౌండ్లు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు మూతపడనున్నాయి.అయితే ఫైవ్ స్టార్ హోటళ్లలోని బార్లకు,రిజిస్టర్డ్ క్లబ్బులకు ఈ నిషేధం నుంచి మినహాయింపునిస్తున్నట్లు సీపీ స్పష్టం చేశారు.భక్తులు బోనాల పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకొనేందుకే ఈ ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

# రామంతపూర్‌లో శ్రీశ్రీశ్రీ గంగాలక్ష్మీ భవాని అమ్మవారి శాంతి కళ్యాణ మహోత్సవంలో యన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్





**ఉప్పల్,ఆగస్టు7,(ప్రజాజ్యోతి):** శుక్రవారం రామంతపూర్ ఇంద్రనగర్‌లో శ్రీశ్రీశ్రీ గంగాలక్ష్మీభవాని అమ్మవారి చతుర్దశి (14వ) వార్షికోత్సవ మహోత్సవాలలి సందర్భంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ గంగాలక్ష్మీ భవాని అమ్మవారి శాంతి కళ్యాణోత్సవానికి ప్రజానాయకుడు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీర్వచనాలు పొందారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ, అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సనాతన ధర్మ పరిరక్షణలో దేవాలయాలు, ఆధ్యాత్మిక ఉత్సవాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు యువతకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటి చెబుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా బిజెపి సీనియర్ నాయకులు వల్లపు జగన్ యాదవ్ ఇటికల వెంకటేష్, పెంటం శైలేందర్, దర్శనాల సుధాకర్, వెంకటేష్, మోహన్ కృష్ణ, శేఖర్ ఆలయ కమిటీ అధ్యక్షులు పూస సత్తయ్య, ఆలయ కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ కు ఆహ్వాన పత్రికను అందించిన నల్ల పోచమ్మ ఆలయ కమిటీ



**ఉప్పల్,ఆగస్టు7,(ప్రజాజ్యోతి):** ఇందిరానగర్ నల్ల పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు బోనాలు పండుగ సందర్భంగా బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ కు ఆదివారం జరగబోయే బోనాలు పండుగకు ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చంద్రమౌళి చంద్రశేఖర్ రాజిరెడ్డి శ్రీధర్ శ్రీశైలం అశోక్ బాలయ్య కట్ట బుచ్చన్న గౌడ్ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

# మొబైల్ ఫోన్ దొంగ అరెస్ట్... రూ.80 వేల విలువైన ఐఫోన్-16 ప్లస్ స్వాధీనం

**కూకట్ పల్లి, ఆగస్ట్ 07 (ప్రజా జ్యోతి)** : కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మొబైల్ ఫోన్ చోరీ కేసును పోలీసులు త్వరితగతిన ఛేదించారు. ఈ కేసులో అలవాటైన మొబైల్ ఫోన్ దొంగను అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి సుమారు రూ.80 వేల విలువైన ఆపిల్ ఐఫోన్-16 ప్లస్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, విశ్వసనీయ సమాచారం మేరకు లులు మాల్ పరిసర ప్రాంతంలో నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతడు చోరీ చేసినట్లు అంగీకరించాడు. అనంతరం చట్టపరమైన పంచనామా నిర్వహించి చోరీకి గురైన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన నిందితుడు అండే వెంకట రమణ (40). ఇతడు కూలీగా పనిచేస్తూ ప్రస్తుతం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రి ప్రాంగణం సమీపంలోని ఫుట్‌పాత్‌పై నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో కూడా మొబైల్ ఫోన్ చోరీ కేసుల్లో అరెస్టయిన అలవాటైన నేరస్థుడిగా పోలీసుల విచారణలో వెల్లడైంది. కేపీహెచ్‌బీ పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. షాపింగ్ మాల్స్, మార్కెట్లు, బస్ స్టాండ్లు, మెట్రో స్టేషన్లు, జాతరలు వంటి రద్దీ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, పర్సులు వంటి విలువైన వస్తువులను జిప్ ఉన్న బ్యాగ్ లేదా సురక్షితమైన జేబులో ఉంచుకోవాలని, అపరిచితుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు.సూచనలు మొబైల్ పోయిన వెంటనే చేయాల్సినవి సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసి ఐఎంఈఐ నంబర్‌ను బ్లాక్ చేయించాలి. సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా డయల్-112కు వెంటనే ఫిర్యాదు చేయాలి. డెబిట్, క్రెడిట్ కార్డులు, యూపీఐ, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, డిజిటల్ వాలెట్ సేవలను వెంటనే నిలిపివేయాలి. ఈ-మెయిల్, బ్యాంకింగ్, సోషల్ మీడియా తదితర ఖాతాల పాస్‌వర్డులను మార్చుకోవాలి. సంబంధిత మొబైల్ సేవా సంస్థకు సమాచారం ఇచ్చి సిమ్ కార్డును బ్లాక్ చేయించాలి. ప్రతి మొబైల్ ఫోన్ పోయిన లేదా చోరీకి గురైన ఘటనను తప్పనిసరిగా పోలీసులకు, అలాగే సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేయాలని కేపీహెచ్‌బీ పోలీసులు ప్రజలను కోరారు. సమయానికి ఫిర్యాదు చేస్తే మొబైల్‌ను గుర్తించే అవకాశాలు పెరగడంతో పాటు సైబర్ మోసాలను కూడా నివారించవచ్చని



పోలీసులు తెలిపారు.

# కేపీహెచ్‌బీలో సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కార్యక్రమం

**సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, విద్యార్థులకు కీలక సూచనలు**

**సెక్స్‌టార్షన్ నుంచి డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల వరకు జాగ్రత్తలు వివరించిన పోలీసులు**

**కూకట్‌పల్లి, ఆగస్ట్ 07 (ప్రజా జ్యోతి)** :ఎప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజల్లో అప్రమత్తత పెంపొందించేందుకు కేపీహెచ్‌బీ పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. అనేక సాఫ్ట్‌వేర్ సంస్థలు, శిక్షణా కేంద్రాలు కార్యకలాపాలు నిర్వహిస్తున్న కేపీహెచ్‌బీలోని మంజీరా ట్రినిటీ కమర్షియల్ కాంప్లెక్స్‌లో శుక్రవారం సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ, డీఐ, సైబర్ వారియర్ బృందం పాల్గొని ఉద్యోగులు, విద్యార్థులు, వివిధ సంస్థల ప్రతినిధులు, ప్రజలకు సైబర్ నేరాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రస్తుతం ఎక్కువగా జరుగుతున్న సెక్స్‌టార్షన్ మోసాలు, ఉద్యోగాల పేరుతో మోసాలు, పెట్టుబడుల పేరుతో మోసాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, ఫిషింగ్ లింకులు, యూపీఐ, బ్యాంకింగ్ మోసాలు,




సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు వంటి అంశాలపై విపులంగా వివరించారు. సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను ఎలా లక్ష్యంగా చేసుకుంటారు, నకిలీ కాల్స్, సందేశాలు, లింకులు, నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఎలా మోసగిస్తారనే విషయాలను ఉదాహరణలతో వివరించారు. అలాగే వ్యక్తిగత సమాచారం, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, యూపీఐ పిన్ వంటి గోప్యమైన సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయడం, అలాగే జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా వెంటనే ఫిర్యాదు నమోదు చేయడం వల్ల మోసపోయిన డబ్బును తిరిగి పొందే అవకాశాలు పెరుగు తాయని అధికారులు వివరించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా గతంలో సైబర్ మోసాలకు గురైన కొందరు బాధితులు స్వచ్ఛందంగా తమ అనుభవాలను పంచుకున్నారు. సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి ఎలా మోసపోయామో, ఆ సమయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను వివరించారు. వారి నిజ జీవిత అనుభవాలు అక్కడున్న వారిని తీవ్రంగా ఆలోచింపజేయడంతో పాటు డిజిటల్ లావాదేవీలు, సోషల్ మీడియా వినియోగంలో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తు చేశాయి. చివరిగా నిర్వహించిన ప్రశ్నలు--సమాధానాల (ఇంటరాక్టివ్) సెషన్లో పాల్గొన్నవారి సందేహాలకు పోలీసులు సమాధానాలు ఇచ్చారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు కేపీహెచ్‌బీ పోలీసులు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పాల్గొన్న ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు అభిప్రాయపడి పోలీసు శాఖ చొరవను అభినందించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ డిజిటల్ సేవలను వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, సందేశాలు, లింకులు లేదా ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో అప్రమత్తతే సైబర్ నేరాల నుంచి రక్షణకు ఉత్తమ మార్గమని కేపీహెచ్‌బీ పోలీసులు సూచించారు.

# బోడుప్పల్ సర్కిల్ లోని డివిజన్ ల సమస్యల పై జోనల్ కమిషనర్ కు వినతి పత్రం,

**తోటకూర అజయ్ యాదవ్, కర్రె రాజేష్, తుంగతుర్తి రవి, బొమ్మక్ కళ్యాణ్**

**మేడిపల్లి డివిజన్ లోని ధరణి కాలనీకి యూజీడీ మంజూరు చేయాలి... తుంగతుర్తి రవి**

**ఉప్పల్,ఆగస్టు7,(ప్రజాజ్యోతి)**:మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్,9వ డివిజన్ మేడిపల్లి ధరణి కాలనీలో యూజీడీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరుతూ బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్, పోచారం డివిజన్ అధ్యక్షులు కర్రె రాజేష్, బోడుప్పల్ డివిజన్ అధ్యక్షులు బొమ్మక్ కళ్యాణ్ కౌకుట్ల జీవన్ రెడ్డి తో కలిసి మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, జోనల్ కమిషనర్ రాధికా



గుప్తా కు వినతిపత్రం అందజేశారు.ధరణి కాలనీలో యూజీడీ లేకపోవడంతో మురుగునీటి గుంతలు, దుర్వాసన, దోమల బెడదతో పాటు ఊర పందుల సంచారం పెరిగిందని తెలిపారు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణమే యూజీడీ పనులకు నిధులు మంజూరు చేసి, నిర్మాణ పనులు చేపట్టాలని



కోరారు. అలాగే డివిజన్ పరిధిలోని పలు కాలనీల సమస్యల గురించి వివరించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో నాగరాజు, సోమయ్య ధరణి కాలనీ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రకాష్,జగత్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యకు చెక్..

**జెడ్పీహెచ్ఎస్‌లో ఇంజక్షన్ వెల్‌కు గ్రీన్ సిగ్నల్**

**అంతారం గ్రామపంచాయతీ నుంచి ఎన్‌ఓసీ జారీ**

**చేవెళ్ల ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)**: చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) ఆవరణలో ఇంజక్షన్ వెల్ ఏర్పాటు చేసేందుకు గ్రామపంచాయతీ నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం (ఎన్‌ఓసీ) జారీ చేసింది. గ్రామంలో భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు ఎండిపోవడంతో తాగునీటి సమస్య తీవ్రంగా మారిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఇంజక్షన్ వెల్ ద్వారా వర్షపు నీరు భూమిలోకి ఇంకి




భూగర్భ జలమట్టం పెరగడంతో పాటు గ్రామంలోని బోర్లలో నీటి లభ్యత మెరుగుపడుతుందని గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి పేర్కొన్నారు. ఈ పనుల అమలుకు గ్రామ పంచాయతీతో పాటు గ్రామ ప్రజలు కూడా పూర్తి సహకారం అందిస్తామని ఎన్‌ఓసీలో స్పష్టం చేశారు. దీంతో గ్రామంలో నీటి సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# చెప్పడం కాదు పనిచేసి చూపిస్తాం అరుణ్ పటేల్

**వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పలు కాలనీలలో 25 కొత్త సీట్ లైట్**





**ఉప్పల్, ఆగస్టు7,(ప్రజాజ్యోతి)** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బాలకృష్ణ నగర్ ఫేస్ 1 ఉ 2 మరియు రామ్ శంకర్ నగర్ కాలనీలలో ఇటీవల 'బస్తీ బాట' కార్యక్రమాన్ని నిర్వహించిన యువనాయకుడు ఆకారపు అరుణ్ పటేల్ స్థానిక ప్రజలకు ఇచ్చిన మాటను కేవలం వారం రోజుల్లోనే నెరవేర్చారు. కాలనీవాసుల సమస్యలను స్వయంగా తెలుసుకుని, చీకటితో ఇబ్బంది పడుతున్న వీధుల్లో కొత్త స్ట్రీట్ లైట్లను ఏర్పాటు చేయించారు. ఇచ్చిన హామీని ఇంత వేగంగా అమలు చేసి, ప్రజా సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్న అరుణ్ పటేల్ కు కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షుడు కాశీం గౌడ్, గౌరవ అధ్యక్షుడు స్వామి కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని, అరుణ్ పటేల్ కు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే ఆరోగ్య శ్రీ పథకం: కొమ్ము రాజశేఖర్ మాదిగ.

**రంగారెడ్డి ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే ఆరోగ్య శ్రీ పథకం ఆచరణలోకి వచ్చింది అని ఎల్బీనగర్ ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము రాజశేఖర్ మాదిగ అన్నారు. కొత్తపేట లో కొమ్ము రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పోరాటం ఫలితంగానే



ఆరోగ్యశ్రీ పథకం తీసుకురావడం జరిగింది అని 2004 ఆగస్టు7 న గుండె జబ్బుల చిన్నారుల సదస్సు జరిగింది.ఆ సదస్సులో ఒక బాలుడు మృతి చెందగా మృతదేహంతో ట్యాంక్ బండ్ పై మందకృష్ణ మాదిగ ఆందోళనతో ప్రభుత్వం దిగివచ్చి ఉచితంగా ఆపరేషన్ చేపిస్తామని ప్రకటించింది అని, ఆరోగ్యశ్రీ రూప కల్పనా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు మీసాల నాగరాజు, డప్పు కళాకారుల సంఘం మహంకాళి శ్రవణ్, సురారపు హుస్సేన్, పాల్వాయి రమేష్ ఇరుగు చంటి ఇరుగు నాగరాజు, శ్రీను,, సతిష్, రవి, వెంకటేష్, వెంకన్న,, యల్లయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

# అంజయ్య నగర్ వార్డు ఆఫీస్ ను అన్యాక్రాంతం కాకుండా కాపాడిన

**-డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 07 (ప్రజాజ్యోతి)**: గత 30 సంవత్సరాలుగా కబ్జా కోరల్లో చిక్కుకున్న అంజయ్య నగర్ వార్డ్ ఆఫీసును సిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ కబ్జా నుండి విముక్తి కల్పించడం జరిగింది.డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కూల్చివేతలు నిర్వహించడం జరిగినది. అంజయ్య నగర్ వార్డ్ ఆఫీసులోని పరిసరాలను గత కొన్ని సంవత్సరాలుగా



కొంతమంది కబ్జా చేసి నివాసం ఉంటున్న వారిని డిప్యూటీ కమిషనర్ గుర్తించి వాటిని కూల్చివేసి అంజయ్య నగర్ వార్డ్ ఆఫీసు ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.ఈ కూల్చివేతల వలన జరిగిన ప్రయోజనాలకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేయడం జరిగినది. వార్డు ఆఫీస్ విశాలంగా అందరికీ ఉపయోగకరంగా వినియోగించుకునే విధంగా కృషిచేసిన మున్సిపల్ అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. కూల్చివేతల వలన నిరాశ్రయులైన ప్రజలకు ప్రభుత్వం నుండి ప్రత్యామ్నాయా ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఈ కూల్చివేతల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ

**చేవెళ్ల 1,2,3,4 అంగన్‌వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు**





**చేవెళ్ల, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)**: ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా చేవెళ్ల 1,2,3,4 అంగన్‌వాడి కేంద్రలలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్‌పర్సన్ సమంత, 12వ వార్డు కౌన్సిలర్ మనీషా,15 వ కౌన్సిలర్ శైలజ, 18 వ వార్డు కౌన్సిలర్ మంగలి కళ్యాణి, 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, సూపర్ వైజర్ రేవతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శిశువు పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించడం అత్యంత అవసరమని, ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచే పోషకాలు సమృద్ధిగా ఉంటాయని తెలిపారు. ప్రతి శిశువుకు తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం పోషకాహారంతో పాటు కనీసం రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు అందించాలని సూచించారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలకు అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని, ఆరు నెలలు నిండిన చిన్నారులకు బాలామృతం, గుడ్లు తదితర పోషకాహారాన్ని ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకుని తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ భారతి, ఉమారాణి, ప్రవీణ అఫియా నూర్జహాన్ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సహచరి సమన్వయ కార్యక్రమం విజయవంతం

**అల్వాల్, ఆగస్టు 7 ప్రజా జ్యోతి** మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రజల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో, నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు 'సహచరి' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్లో సహచరి సమన్వయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 130 మంది సహచరి సభ్యులు హాజరయ్యారు.కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ విధులు, మహిళలు మరియు చిన్నారులకు సంబంధించిన చట్టాలు, మానవ అక్రమ రవాణా (ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్) నివారణ, సైబర్ మోసాలపై అవగాహన, అలాగే 'నేను సైతం 2.0' కార్యక్రమం గురించి సభ్యులకు సమగ్రంగా వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీపీ (విమెన్ సేఫ్టీ వింగ్) ఉషారాణి హాజరై మహిళల భద్రతలో సహచరి సభ్యుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి (బేగంపేట్ డివిజన్), డబ్ల్యూపీఎస్ బేగంపేట్ సుజిత, ప్రాజెక్ట్ ఆఫీసర్ సుధాకర్ (అల్వాల్), సహచరి కోఆర్డినేటర్ ప్రవీణ్ (అల్వాల్ ప్రాంతం), డా. శ్రీకాంత్



(యూపీహెచ్‌సీ అల్వాల్), సీడీఈడబ్ల్యూ అల్వాల్ సభ్యులు, భరోసా బృందం, షీ టీమ్ బేగంపేట్ డివిజన్, ఏహెచ్‌టీయూ సభ్యులు, ఫ్యామిలీ కౌన్సిలర్ నళిని, అల్వాల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.పాల్గొన్న అధికారులు, సహచరి సభ్యులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, మహిళలు మరియు చిన్నారుల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, సమాజంలో పోలీస్–ప్రజల సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి...



**అల్వాల్, ఆగస్టు 7 ప్రజా జ్యోతి** అల్వాల్ పరిధిలోని జానకీనగర్‌లో నెలకొన్న పలు పౌర సమస్యలను మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ పర్యటనలో అరుణ్, ప్రశాంత్, లింగారెడ్డి, సాజిద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీలో పర్యటించిన శాంతి శ్రీనివాస్ రెడ్డి స్థానిక నివాసితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రధానంగా మురుగునీటి పారుదల (సీవరేజ్) సమస్యలు, యోగా ప్రాంతంలో టైల్స్ ఏర్పాటు అవసరం, పారిశుద్ధ్య నిర్వహణలో ఉన్న లోపాలు వంటి అంశాలను స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు.నివాసితులు తెలిపిన ప్రతి సమస్యను శాంతి శ్రీనివాస్ రెడ్డి క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి వెంటనే తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.కాలనీల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి స్థానికుల సహకారంతో పాటు అధికారులతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. స్థానికులు సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి స్పందించిన శాంతి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు





**కొడంగల్ ఆగస్టు 07 ప్రజా జ్యోతి న్యూస్ :** శుక్రవారం కొడంగల్ మండల కేంద్రంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను అత్యంత వైభవంగా బోనాల వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు సమర్పించి అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో నిర్వహించిన పోతురాజు విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోతురాజు పాత్రధారుల ఉత్సాహభరిత ప్రదర్శన ప్రేక్షకుల నుంచి విశేష ప్రశంసలు అందుకుంది. ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు శ్రేయోభిలాషులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బోనాల పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని విద్యార్థులకు పరిచయం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మక్సూద్ అలీ మాట్లాడుతూ, విద్యతో పాటు మన సంప్రదాయాలు, సంస్కృతిని విద్యార్థులు తెలుసుకొని ఆచరించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ యొక్క బోనాల పండుగ వేడుకలు ఆనందోత్సాల మధ్య విజయవంతంగా జరుపుకోవడం విశేషం . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విష్ణు, కష్టప్ప, సంజు, రవి, హరికృష్ణ, కృష్ణ, కవిత, సునిత తదితరులు పాల్గొన్నారు.

# సెలవు దినాల్లోనూ ఎస్ఐఆర్..

### విధులకు అధికారులు, సిబ్బంది




**పరిగి, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు రాబోయే వరుస సెలవు దినాల్లో కూడా సంబంధిత అధికారులు, సిబ్బంది విధులకు హాజరు కావాలని ఎన్నికల శాఖ ఆదేశించింది జిల్లా కలెక్టర్ ఓ జిల్లా ఎన్నికల అధికారి వికారాబాద్ ఆదేశాల మేరకు పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో డిజిటలైజేషన్ ప్రక్రియ, ఏఎస్డి (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డుబ్లికేట్) జాబితాల రూపకల్పన, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రతిపాదనల తయారీ పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆగస్టు 08 (శనివారం), 09 (ఆదివారం), 10 (సోమవారం) తేదీల్లో సంబంధిత సిబ్బంది విధులకు తప్పనిసరిగా హాజరై పెండింగ్ పనులను పూర్తి చేయాలని పరిగి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి ఆదేశాలు జారీ చేశారు. ఓటరు జాబితాల శుద్ధీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను సమయానికి పూర్తి చేయడంతో పాటు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయడమే ఈ ప్రత్యేక విధుల ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

# కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సీఐ బషీర్ అహ్మద్

### శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే సూచన



**బోయిన్ పల్లి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):** తుకారాం గేట్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బషీర్ అహ్మద్ శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ నూతన సీఐకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు సత్వర సేవలు అందించాలని కోరారు. రానున్న బోనాల జాతర నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, భక్తులు మరియు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.

# విమలక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు



**కొడంగల్ ఆగస్టు 7 ప్రజా జ్యోతి న్యూస్:** తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ (టఫ్) చైర్ పర్సన్, అరుణోదయ సంస్కృతిక సమాఖ్య ఉమ్మడి తెలుగు రాష్ట్రాల గౌర అధ్యక్షురాలు, ప్రజా యుద్ధభేరి పాటల పెద్దక్క కామ్రేడ్ విమలక్క గారి 62 వ వేడుకలను పురస్కరించుకొని పూల బొకేతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఏరన్ పల్లి శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు,అరుణోదయ సంస్కృతిక సమైక్య రాష్ట్ర కార్యదర్శి చెవిటి అనిత కుమారి, తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బాధ్య లు కొర్ర పాండు నాయక్ లు మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం బహుజనుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న విమలక్క గారు మరెన్నో జన్మదినం వేడుకలు జరుపుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సూర్య నాయక్, ఎల్ ఎస్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద నాయక్, అరుణోదయ కళాకారుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం..

### గడిసింగాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో షీ టీం కార్యక్రమం -- సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, డ్రగ్స్‌పై చైతన్యం






**పరిగి, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు చట్టాలపై అవగాహనతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ సర్వేశం సూచించారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు శుక్రవారం పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని గడిసింగాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిగి సబ్ డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలపై జరిగే నేరాలు, నిర్భయ, పోక్సో చట్టాలు, డయల్–100, షీ టీం సేవలు, సీసీ కెమెరాల వినియోగం, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ మరియు ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు మరియు 1930 హెల్ప్‌లైన్ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని, సామాజిక మాధ్యమాల్లో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ గడిసింగాపూర్ ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆదిశంకర్, షీ టీం సభ్యులు సావిత్రి, శోభ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిడ్డల సురక్షిత భవిష్యత్తుకు తల్లిపాలు అత్యంత శ్రేష్టం

### నందివనపర్తిలో తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన



**యాచారం, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ ఇబ్రహీంపట్నం ప్రాజెక్టు పరిధిలోని నందివనపర్తి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల ఆవశ్యకతపై తల్లులకు, గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టాలని తద్వారా బిడ్డకు మొదటి రక్షణ కవచంగా దోహదంగా ఉంటాయన్నారు. తల్లి బిడ్డల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ శిశువుల మెరుగైన ఆరోగ్యాన్ని పెంపొందించడమే వారోత్సవాల ముఖ్య ఉద్దేశమన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు మొదటి ఆరు నెలలు తల్లిపాలు పట్టడం ద్వారా సంపూర్ణ పోషకాహారం అందుతుందని, నవజాత శిశువుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలు ఎంతగానో ఉపకరిస్తాయని చెప్పారు. తల్లిపాల ద్వారా రోగనిరోధకశక్తి పెరిగి, అనేక వ్యాధుల నుంచి శిశువులకు రక్షణ లభిస్తుందని చెప్పారు. తల్లిపాలు బిడ్డలకు అమూల్యమైన వరం అన్నారు. శిశువుల మెరుగైన భవిష్యత్తుకు, వికాసానికి తల్లి పాలు అత్యంత శ్రేష్టం అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జెనిగె శ్రీశైలం, వార్డు సభ్యులు, సిడిపిఓ వినీతాదేవి, సూపర్వైజర్ సరళ, అంగన్వాడీ టీచర్లు, తల్లులు, బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# సరూర్‌నగర్‌లో పట్టణ నిరాశ్రయుల కోసం ఎస్ యూ హెచ్ షెల్టర్.

**రంగారెడ్డి ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** సరూర్‌నగర్ సర్కిల్-12 పరిధిలోని నిరాశ్రయులను గుర్తించి, వారికి వసతి కల్పించడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించి సొంత ప్రాంతాలకు పంపే ఉద్దేశంతో ఎస్ యూ హెచ్ - ( షెల్టర్ ఫర్ అర్బన్ హోమ్ లెస్) కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు.
ఈ షెల్టర్ నిర్వహణకు సరూర్‌నగర్‌లోని పాత వార్డు కార్యాలయ భవనాన్ని ఎంపిక చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిరాశ్రయులకు భోజనం, వసతి, వైద్య సహాయంతో పాటు కౌన్సెలింగ్ అందించనున్నామన్నారు. ఈ షెల్టర్‌లో తాత్కాలిక ఆశ్రయ బాధ్యతలను నిర్వహించేందుకు ఆసక్తి గల స్వచ్ఛంద సంస్థలు తమ వివరాలతో సరూర్‌నగర్ సర్కిల్-12 డిప్యూటీ కమిషనర్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

# జనరేటర్ ఉన్నా ఉపయోగం లేదు.. నిలిచిపోతున్నభూ రిజిస్ట్రేషన్లు

-కరెంటు లేక అవస్థలు పడుతున్న రిజిస్ట్రేషన్ దారులు
-దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి తప్పని ఇబ్బందులు



**బషీరాబాద్, ఆగస్టు 07ప్రజాజ్యోతి:** బషీరాబాద్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జనరేటర్ ఉన్నప్పటికీ అది సక్రమంగా పనిచేయకపోవడంతో భూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ తరచూ నిలిచిపోతున్నట్లు రిజిస్ట్రేషన్ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో ప్రత్యామ్నాయంగా జనరేటర్ పనిచేయకపోవడంతో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అంతరాయం ఏర్పడుతోంది. దీంతో అదే రోజు పూర్తికావాల్సిన రిజిస్ట్రేషన్లు వాయిదా పడి మరుసటి రోజుకు మారుతున్నాయని బాధితులు చెబుతున్నారు. హైదరాబాద్‌తో పాటు ఇతర దూర ప్రాంతాల నుంచి రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలు రోజంతా కార్యాలయంలో వేచి ఉండాల్సి రావడంతో పాటు అదనపు ప్రయాణ, వసతి ఖర్చులు కూడా భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి తహసీల్దార్ కార్యాలయంలోని జనరేటర్‌ను తక్షణమే మరమ్మతులు చేసి, విద్యుత్ అంతరాయం వచ్చినా రిజిస్ట్రేషన్ సేవలకు ఆటంకం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. జెనరేటర్ విషయంపై తహసిల్దార్ కి వివరణ అడగగా ఎప్పటినుంచో పని చేయడం లేదు ఇట్టి విషయంపై తెలియదని చెప్పడం జరిగింది.

# సమస్యల వలయంలో పాత తాండూరు బాలికల పాఠశాల

-మురుగునీటి నిలువలతో విద్యార్థులకు ఇబ్బందులు
-సమస్యలు పరిష్కరించేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం





**తాండూరు ఆగస్టు 7 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా పాత తాండూరులో కొనసాగుతున్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గత కొంతకాలంగా మురుగునీటి నిలువలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు బి ఆర్ ఎస్ వి విద్యార్థి బృందం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజు పాఠశాలను సందర్శించిన బిఆర్ఎస్వి విద్యార్థి బృందం స్థానిక ప్రధానోపాధ్యాయు రాలు శోభరాణి ని కలిసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై గుర్తు చేశారు. బిఆర్ఎస్వి జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు మాట్లాడుతూ పాఠశాల ముందు రోడ్డుపై మురికి నీరు నిలిచి ఉండటంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షం వస్తే రోడ్డు మొత్తం వరద నీరు నిలిచి, రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం కారణంగా భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. విద్యా వ్యవస్థను మెరుగుపరుస్తామంటున్న పాలకులు పాఠశాలలో ఎదురైన సమస్యలు పరిష్కారానికి రాలేవా అంటూ ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రుల పర్యటనకు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డును తెరిచి, ఆ తర్వాత మళ్లీ మూసివేస్తున్నారని విమర్శించారు. దీనివల్ల విద్యార్థుల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఇట్టి సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని బిఆర్ఎస్వి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి ప్రతినిధులు నసైర్, అబేద్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా సీనియర్ నాయకులు నక్క రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 07(ప్రజాజ్యోతి)** హయత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నక్క రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం హయత్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రవీందర్ గౌడ్‌తో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రవీందర్ గౌడ్ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన భవిష్యత్తులో రాజకీయ రంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని రవీందర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నక్క రవీందర్ గౌడ్ మాట్లాడుతూ తనపై అభిమానంతో ప్రత్యక్షంగా పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అభిమానుల ఆదరభిమానాలు, ప్రేమానురాగాలు ఎల్లప్పుడూ తనపై ఇలాగే ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# జోన్ కమిషనర్ రాధిక గుప్త(ఐఏఎస్)ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,ఆగస్టు7,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జోన్ కమిషనర్ రాధిక గుప్త (ఐఏఎస్ ) ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లో పెండింగ్‌లో ఉన్న రోడ్ల పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు తగిన నిధులు కేటాయించి, పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ మహంకాళి దేవాలయం (ఉప్పల్ మెయిన్ రోడ్) బోర్డు మెంబర్ గా మా శెట్టి రాఘవేంద్ర గుప్త



**ఉప్పల్ ఆగస్టు 7 ప్రజా జ్యోతి** ఉప్పల్ మహంకాళి దేవాలయం మెయిన్ రోడ్డు లో గల ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సందర్భంగా కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆలయం కార్యనిర్వహణ అధికారి మాశెట్టి రాఘవేంద్ర గుప్తాను ఉప్పల్ మహంకాళి దేవాలయం (మెయిన్ రోడ్డు) దేవాలయం బోర్డుమెంబర్ గా నిర్ణయించడం జరిగింది కావున బోర్డు మెంబర్ గా మాశెట్టి రాఘవేంద్ర గుప్త ప్రమాణస్వీకారానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు విచ్చేసి నూతనంగా బోర్డ్ మెంబర్గా మా శెట్టి రాఘవేంద్ర గుప్తా ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రెసిడెంట్ బిక్కుమళ్ళ సంతోష్ గుప్తా సెక్రటరీ పాలడుగు సంతోష్ గుప్తా ట్రీజరర్ రేణిగుంట కిరణ్ కుమార్ గుప్తా బిక్కుమళ్ళ సంతోష్ గుప్తా
తోడుపునూరి మహేష్ గుప్తా
రెడ్డి శెట్టి నరేష్ గుప్తా
సముద్రాల నవీన్ గుప్తా
బిక్కుమళ్ళ రవి గుప్తా
రెడ్డి శెట్టి అవినాష్ గుప్తా
బిక్కుమళ్ళ రాకేష్ గుప్తా
బిక్కుమళ్ళ ఆనంద్ గుప్తా
బిక్కుమళ్ళ హరీష్ గుప్తా
బిక్కుమళ్ళ శ్రీకాంత్ గుప్తా
తదితరులు పాల్గొన్నారు

# బీసీ హాస్టల్‌లో పురుగుల అన్నం..!

విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమంటూ ఎస్ఎఫ్ఐ ఆగ్రహం
బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్








**చేవెళ్ల ఆగస్టు 07(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని బీసీ సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులకు వడ్డించిన అన్నంలో పురుగులు కనిపించాయని ఆరోపిస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం హాస్టల్‌ను సందర్శించి ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాసిరకం బియ్యం, పాడైపోయిన కూరగాయలతో భోజనం వడ్డిస్తున్నారని ఆరోపించారు. హాస్టల్ కుక్‌ను ప్రశ్నించగా, బియ్యం సరఫరా సమయంలోనే పురుగులతో వస్తోందని చెప్పినట్లు తెలిపారు. సంక్షేమ హాస్టళ్లకు నాసిరకం బియ్యం సరఫరా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, సంబంధిత రేషన్ డీలర్ లైసెన్స్‌ను రద్దు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని ఘటనపై విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు, నాయకులు అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బోయిన్‌పల్లి బోనాల మార్గంలో గుంతల పూడ్చివేత

జక్కుల మహేశ్వర్ రెడ్డి చొరవతో వెంటనే స్పందించిన కంటోన్మెంట్ అధికారులు





**బోయిన్‌పల్లి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి):** రానున్న బోయిన్‌పల్లి బోనాల ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని జక్కుల మహేశ్వర్ రెడ్డి చొరవతో ఫలహార బండి ఊరేగింపు మార్గంలోని రోడ్ల గుంతలను కంటోన్మెంట్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పూడ్చివేశారు. బోనాల సందర్భంగా సెవెన్ టెంపుల్స్ నుంచి పులారెడ్డి బంగ్లా వరకు జరిగే ఫలహార బండి ఊరేగింపు మార్గాన్ని జక్కుల మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లపై ఉన్న గుంతల వల్ల భక్తులు, స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కంటోన్మెంట్ వార్డ్ ఇంజనీర్ దినేష్ దృష్టికి తీసుకెళ్లారు. జక్కుల మహేశ్వర్ రెడ్డి విజ్ఞప్తిపై స్పందించిన కంటోన్మెంట్ అధికారులు వెంటనే మరమ్మతు పనులు చేపట్టి గుంతలను పూడ్చివేశారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించినందుకు స్థానిక ప్రజలు జక్కుల మహేశ్వర్ రెడ్డికి, సహకరించిన కంటోన్మెంట్ అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సింగిల్ విండోలకు కొత్త సారథులు

నూతన చైర్మన్లను సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్‌నగర్ ఆగస్ట్ 07(ప్రజాజ్యోతి):** నియోజకవర్గ పరిధిలోని సింగిల్ విండో సహకార సంఘాలకు నూతన చైర్మన్లు, డైరెక్టర్ల నియామకాలు పూర్తయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాలుగు మండలాలకు చెందిన సహకార సంఘాలకు నూతన బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన చైర్మన్లను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నందిగామ మండలం చేగూరు సొసైటీ చైర్మన్‌గా పసుల బుచ్చయ్య, నందిగామ సింగిల్ విండో చైర్మన్‌గా కుందారం వెంకటరెడ్డి, మేకగూడ సొసైటీ చైర్మన్‌గా అంబటి ప్రభాకర్, కొందుర్గు మండలానికి జితేందర్‌రెడ్డి, కేశంపేట మండలానికి యన్నం శ్రీధర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దపీట వేస్తోందన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సహకార సంఘాల అభివృద్ధికి నూతన చైర్మన్లు కృషి చేయాలని సూచించారు. రైతుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. నియోజకవర్గంలోని సింగిల్ విండో సహకార సంఘాలకు చైర్మన్ల నియామకాలు పూర్తికావడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

# బదలావ్ జరూరి హై

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర




**కోడంగల్ ఆగస్టు 7 ప్రజా జ్యోతి** న్యూస్ శుక్రవారం వికారాబాద్ జిల్లా పాత తాండూర్ లోనినిజాంషాహీదర్గా చౌక్ లో సిపిఐ నిర్వహిస్తున్న “బదలావ్ జరూరి హై” పాదయాత్ర, సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ పిలుపుతో, సిపిఐ వికారాబాద్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న బిజెపిని గద్దెదించాలని పిలుపునిచ్చారు. ఈ బిజెపి పాలన వచ్చిన తర్వాత ధరల పెరుగుదల విపరీతంగా పెరిగిందని, దాన్ని అరికట్టాలని, సార్వత్రిక విద్య, వైద్యం అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని, ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న వాటిపై ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదని తెలిపారు. పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలని, సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని అబద్ధపు హామీల్లో గద్దెనెక్కిన బిజెపి ఆ హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా చేసి, ఒకవైపు దేశ సంపదనంతా వారికి దోచిపెడుతూ, పని చేసే కార్మికులకు పొట్ట కొట్టే ప్రయత్నం చేసి నిర్దాక్షిణ్యంగా, ని సిగ్గుగా కొత్త లేబర్ కోడ్లను తీసుకొని రావడం వారి చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు. బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈవీఎం ట్యాంపరింగ్ చేస్తున్నారని అందరికీ కూడా అనుమానాలు ఉన్నాయి అని ఈ సందర్భంగా ఆమె అన్నారు. బ్యాలెట్ పేపర్ పై ఎన్నికలు నిర్వహించడంలో తమకున్న నష్టమేందో బహిరంగం చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపెద్ద దేశాల్లో బ్యాలెట్ పేపర్ పై ఎన్నికలు ఉంటే మనదేశంలో మాత్రం ఈవీఎంలను ఉపయోగించడం దాని రహస్యం అందరికీ అర్థమవుతుందని అన్నారు. దళితులపై ,ఆదివాసులపై దౌర్జన్యం, ఆకృత్యాలను దాడులను ఆపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పీర్ మొహమ్మద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్, అబ్దుల్లా, రవీందర్, మునీర్, అహ్మద్, రాజు, రాజేందర్, గోరెప్ప ఎల్లప్ప బైండ్ల రాజు, నరసమ్మ, బాలమ్మ, లక్ష్మి, మానెమ్మ, తదితరుల తో పాటు ఆ ప్రాంత యువకులు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో పర్యటించిన మున్సిపల్ చైర్ పర్సన్

-8వ వార్డు అభివృద్ధి కి 25 లక్షలు నిధులు కేటాయించాం

-మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి





**తాండూరు ఆగస్టు 7 ప్రజా జ్యోతి :-** పట్టణ శివారులోని ఇందిరమ్మ కాలనీలో మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్రెడ్డి పలువురు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ఎనిమిదవ వార్డులో అభివృద్ధి చేపట్టడం కోసం త్వరలో రూ.25 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకరం చుడతామని చెప్పారు.8వ వార్డులో పర్యటించిన చైర్ పర్సన్ వార్డులో నెలకొన్న సమస్యలపై స్థానిక ప్రజల్ప్రతో అడిగి తెలుసుకున్నారు.రాజకీయ పార్టీలకు అతీతంగా 8వ వార్డును దశలవారీగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే రూ 25 నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తామని తెలిపారు. వార్డులో మిగిలిన అభివృద్ధి పనుల వివరాలను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వారి సహకారంతో పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే రాజీవ్, ఇందిరమ్మ కాలనీలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కల్పించిందని,ఆయా కాలనీల అభివృద్ధికి కూడా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ జావీద్, మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి , అధికారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలోని పాఠశాలకు ప్రహరీ లేక ఇబ్బందులు

సరైన వసతులు లేక అవస్థలు పడుతున్న విద్యార్థులు




**తాండూరు, ఆగస్టు 7, ప్రజాజ్యోతి:** వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలో ఉర్దూ, తెలుగు మీడియం తరగతులు కొనసాగుతున్నప్పటికీ, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపడా తరగతి గదులు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు చెబుతున్నారు. అదేవిధంగా పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల పరిసరాల్లోకి ఇతరులు, పశువులు ప్రవేశించే అవకాశం ఉండటంతో విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులను కూడా మెరుగుపరచాలని కోరుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధికారులు స్పందించి పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించడంతో పాటు అదనపు తరగతి గదులు, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

## అంకిత స్వచ్ఛంద సంస్థ సేవలు మరువలేనివి

గ్రామీణ కార్మికులకు ఎంతో తోడ్పాటు

చెంగోల్ సర్పంచ్ నర్సమ్మ




**తాండూరు ఆగస్టు 7 ప్రజా జ్యోతి :-**తాండూర్ మండలం చెంగోల్ గ్రామానికి చెందిన అనేక మంది కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న లేబర్ కార్డు వినియోగించడంలో అంకిత స్వచ్ఛంద సేవ సంస్థ చేస్తున్న కృషి ఫలితంగా ఎంతోమంది కార్మికులకు లబ్ధి చేకూరిందని గ్రామ సర్పంచ్ నర్సమ్మ పేర్కొన్నారు.శుక్రవారం రోజు గ్రామంలో కార్మికులకు లేబర్ కార్డు నమోదు కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ నర్సమ్మ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు వివిధ పనులలో కార్మికులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ కూడ తప్పనిసరిగా లేబర్ కార్డు పొందాలన్నారు. లేబర్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు.

కుటుంబ యజమాని ఏదైనా అనుకోని పరిస్థితులలో మరణించినా, ఆ కుటుంబం వీధిన పడకుండా ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు. అదేవిధంగా కార్డు ఉన్న వ్యక్తి కుటుంబంలోని ఇద్దరు కూతుర్ల వివాహానికి, కాన్పు సమయంలో ఒక్కొక్కరికి రూ.30 వేల చొప్పున ఆర్థిక సహాయం కూడ పొందవచ్చు అని తెలిపారు.గ్రామీణ కార్మికులకు సేవలు అందిస్తున్న అంకిత స్వచ్ఛంద సంస్థ కృషిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు, అంకిత సంస్థ ప్రతినిధులు నర్సిములు, కార్మికులు పాల్గొన్నారు.

## పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమైనవి

చంద్రవంచ గ్రామంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**తాండూరు ఆగస్టు 7, ప్రజాజ్యోతి:-** తాండూరు మండలం చంద్రవంచ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను స్థానిక అంగన్వాడీ టీచర్ యశోద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్‌హెచ్‌పీ కృష్ణవేణి మాట్లాడుతూ పుట్టిన వెంటనే శిశువుకు అందించే ముర్రుపాలు ఎంతో విలువైనవని, శిశువుకు అవసరమైన పోషకాలు, రోగనిరోధక శక్తిని అందించడంలో అవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు బిడ్డకు పట్టించడం ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. శిశువుకు కనీసం ఆరు నెలల పాటు తప్పనిసరిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు ఇవ్వడంతో శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు, మెదడు అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. తల్లిపాలు పట్టించడం వల్ల శిశువుల్లో అనేక అనారోగ్య సమస్యలను నివారించడంతో పాటు తల్లి, బిడ్డల మధ్య ఉన్న అనుబంధం మరింత బలపడుతుందని వివరించారు. ఆరు నెలల అనంతరం తల్లిపాలతో పాటు శిశువుకు వయస్సుకు అనుగుణంగా పోషకాహారం ( ఘన పదార్థం ) రూపంలో అందించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనన్నారు. ప్రతి రోజు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు వైద్య సిబ్బంది సూచనలను పాటించాలని కోరారు. తల్లిపాల ప్రాముఖ్యతపై గ్రామంలోని మహిళలకు ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ, అపోహలను విడనాడి ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉషారాణి, అంగన్వాడీ టీచర్ యశోద, ఆశా కార్యకర్తలు, బాలింతలు, గర్భిణీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి పరీక్షలపై శిక్షణ కార్యక్రమం

ఎరువుల వినియోగం పై విద్యార్థులకు అవగాహన

రాజేంద్రనగర్ మట్టి పరీక్ష ప్రయోగశాల వ్యవసాయ అధికారులు నుస్రత్, అరుణ





**బషీరాబాద్ ఆగస్టు 7 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ (బాలికల) పాఠశాలలో స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ కింద మట్టి పరీక్షలపై శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ మట్టి పరీక్షా ప్రయోగశాల నుండి వ్యవసాయ అధికారులు నుస్రత్ అరుణనిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హీరయ్య నాయక్, మండల వ్యవసాయ అధికారి అనిత, వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్ ఐజాక్ హెరాల్డ్ పాల్గొన్నారు.సైన్స్ టీచర్ శ్రామణి ,ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మట్టి ఆరోగ్య ప్రాముఖ్యత, మట్టి నమూనాలు సేకరించే విధానం, మట్టి పరీక్షల ప్రయోజనాలు మరియు సమతుల్య ఎరువుల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భవిష్యత్తులో మట్టి సంరక్షణ మరియు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందేలా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పొలంలో మహిళా రైతులతో కలిసి నాట్లు పెట్టన కంజర్ల విజయక్క







**బషీరాబాద్ ఆగస్టు 7 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం నవాంద్గి గ్రామ పరిధిలోలో శుక్రవారం కంజర్ల విజయలక్ష్మి యాదవ్ (విజయక్క) మహిళా రైతులతో కలిసి వరి నాట్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా రైతులతో కలిసి పొలంలోకి దిగి నాట్లు వేస్తూ వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు .అనంతరం మహిళా రైతులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి కుటుంబ పరిస్థితులు, వ్యవసాయ సమస్యలపై చర్చించారు. వారితో కలిసి స్నాక్స్ ఆరగిస్తూ, జానపద పాటలు పాడి సందడి చేశారు. దీంతో మహిళా రైతులు విజయక్కతో తమ అనుబంధాన్ని ఆనందంగా పంచుకున్నారు.ఈ సందర్భంగా విజయక్క మాట్లాడుతూ, “రైతు కుటుంబాల సంక్షేమం, మహిళా సాధికారతే ఫౌండేషన్ లక్ష్యం అని మహిళలకు అండగా ఎల్లప్పుడూ నిలుస్తాను” అని తెలిపారు.

## చెన్నారం గ్రామంలో ఘనంగా మైసమ్మ బోనాల వేడుకలు

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు

గ్రామాభివృద్ధి, రైతుల సుభిక్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు: సర్పంచ్ నవీన పవన్ రెడ్డి





**యాలాల ఆగస్టు 7 ప్రజా జ్యోతి** యాలాల మండలంలోని చెన్నారం గ్రామంలో మైసమ్మ బోనాల వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు తలపై బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా మైసమ్మ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నవీన పవన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. వేడుకల్లో గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక హారతులు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వాడు మెంబర్లు గ్రామ పెద్దలు టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అరవింద్ రెడ్డి చిట్టి పటేల్ గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ టీడీపీకి కొత్త అధ్యక్షుడు



**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఏ క్షణంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అక్కడ అన్ని రాజకీయ పార్టీలు సన్నాహాలు మొదలుపెట్టాయి కూడా. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంది. మరోవైపు భారత రాష్ట్ర సమితి సైతం గట్టిగానే ప్రయత్నాలు చేయనుంది. బిజెపి సైతం బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాలని చూస్తోంది. సాధారణంగా గ్రేటర్ హైదరాబాద్ అంటే ఆంధ్ర సెటిలర్స్ ఎక్కువగా ఉంటారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఏ క్షణంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అక్కడ అన్ని రాజకీయ పార్టీలు సన్నాహాలు మొదలుపెట్టాయి కూడా. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంది. మరోవైపు భారత రాష్ట్ర సమితి సైతం గట్టిగానే ప్రయత్నాలు చేయనుంది. బిజెపి సైతం బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాలని చూస్తోంది. సాధారణంగా గ్రేటర్ హైదరాబాద్ అంటే ఆంధ్ర సెటిలర్స్ ఎక్కువగా ఉంటారు. అందుకే అందరి దృష్టి వారిపై ఉంది. మరోవైపు జనసేన సైతం అభ్యర్థులను బరిలో దించి కీలక స్థానాలను కైవసం చేసుకోవాలని చూస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ పాత్ర ఎలా ఉండబోతుంది అనేది చర్చ. మొన్నటి సార్వత్రిక ఎన్నికలతో పాటు అంతకుముందు అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయలేదు. ఇప్పుడు గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటాలని ఆ పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ముందుగా తెలంగాణలో పార్టీ అధ్యక్ష పదవి భర్తీ చేసి.. బలోపేతంపై ఫుల్ ఫోకస్ పెట్టాలన్నది ఆలోచనగా తెలుస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. మొన్నటి స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బరిలో దిగలేదు. కానీ ఆ పార్టీ సానుభూతిపరులు కొన్నిచోట్ల పోటీ చేసి విజయం అందుకున్నారు. అయితే ఎందుకో తెలంగాణ టిడిపి విషయంలో చంద్రబాబు దూకుడుగా నిర్ణయాలు తీసుకోలేదు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి అక్కడ అన్ని రాజకీయ పార్టీలు టిడిపి వైపు ఆశగా ఎదురు చూసేవి. కానీ తెలంగాణ సెంటిమెంట్ పుణ్యమా అని టిడిపి విషయంలో జరిగిన విష ప్రచారం కూడా ఎక్కువ. టిడిపి పోటీ చేసిన ప్రతిసారి కెసిఆర్ చంద్రబాబును బూచిగా చూపి లాభపడ్డారు. దీనిని గ్రహించిన చంద్రబాబు 2023 ఎన్నికల్లో పూర్తిగా పోటీ చేయలేదు. అప్పుడు భారత రాష్ట్ర సమితి ఓడిపోయింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో.. మళ్లీ బీఆర్ఎస్ ఓడిపోయింది. అంటే చంద్రబాబు పై ఉన్న వ్యతిరేక ప్రచారాన్ని కెసిఆర్ అంతకు ముందు క్యాష్ చేసుకున్నారన్నమాట. తెలంగాణలో సెంటిమెంట్ అనేది పూర్తిగా కనుమరుగయ్యింది. ప్రస్తుతం అభివృద్ధి అజెండాను తెలంగాణ ప్రజలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అందుకే టిడిపి బలోపేతానికి ఇదే సరైన సమయం అని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముందుగా తెలంగాణ టిడిపి అధ్యక్ష బాధ్యతలను భర్తీ చేయాలని చూస్తున్నట్లు సమాచారం. తెలంగాణలో పార్టీని యాక్టివ్ చేస్తే చాలా మంది నేతలు ఆ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే మాజీ మంత్రి బాబు మోహన్, మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి పార్టీలో పని చేసేందుకు ముందుకు వచ్చారు. మీరే కాదు పదుల సంఖ్యలో నాయకులు తిరిగి టిడిపిలోకి క్యూ కట్టే అవకాశం ఉంది. చాలామంది చంద్రబాబుకు స్వచ్ఛందంగా టచ్ లోకి వస్తున్నారని కూడా తెలుస్తోంది. తెలంగాణ టిడిపి బాధ్యతలు తీసుకునేందుకు చాలా మంది నేతలు ఇప్పుడు ముందుకు వస్తున్నారు. భారత రాష్ట్ర సమితి నాయకత్వాన్ని విభేదిస్తూ బయటకు వచ్చారు కవిత. ఆమె సైతం టిడిపిలో పనిచేసేందుకు అప్పట్లో ముందుకు వచ్చారని ప్రచారం సాగింది. అయితే నందమూరి కుటుంబం నుంచి మహిళా నేతగా ఉన్న హరికృష్ణ కుమార్తె సుహాసిని సైతం ప్రస్తుతం ఉపాధ్యక్షురాలుగా ఉన్నారు. మరోవైపు నందమూరి తారకరత్న భార్య అలేఖ్య రెడ్డి సైతం బాధ్యతలు అప్పగిస్తే తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. బిసి వర్గానికి చెందిన అరవింద్ కుమార్ గౌడ్ సైతం పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఆశిస్తున్నారు. అయితే ముందుగా బలమైన నేతలను చేర్చుకొని తర్వాత అధ్యక్ష బాధ్యతలను అప్పగిస్తారని టిడిపిలో ఒక ప్రచారం ఉంది. మరి అందులో నిజం ఎంత ఉందో తెలియాలి.

# సరళా సాగర్ ప్రాజెక్టు



**వరంగల్ :** తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా మదనాపూర్ మండలంలోని చిన్నవాగు (ఊకచెట్టు వాగు)పై ఉన్న సరళా సాగర్ ప్రాజెక్టు సాధారణ ఆనకట్టలకు భిన్నమైనది. గేట్లు ఎత్తాల్సిన అవసరం లేకుండా, విద్యుత్ సహాయం లేకుండా కేవలం గాలి?నీటి పరస్పర చర్యతో ఆటోమేటిక్‌గా పనిచేసే ఈ వ్యవస్థ ఇప్పటికీ ఇంజనీర్లను ఆశ్చర్యపరుస్తోంది. ఇది స్థానిక వనరులు, విదేశీ సాంకేతిక జ్ఞానం, భౌతిక శాస్త్ర సూత్రాల సమ్మేళనంగా నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా మదనాపూర్ మండలంలోని చిన్నవాగు (ఊకచెట్టు వాగు)పై ఉన్న సరళా సాగర్ ప్రాజెక్టు సాధారణ ఆనకట్టలకు భిన్నమైనది. గేట్లు ఎత్తాల్సిన అవసరం లేకుండా, విద్యుత్ సహాయం లేకుండా కేవలం గాలి?నీటి పరస్పర చర్యతో ఆటోమేటిక్‌గా పనిచేసే ఈ వ్యవస్థ ఇప్పటికీ ఇంజనీర్లను ఆశ్చర్యపరుస్తోంది. ఇది స్థానిక వనరులు, విదేశీ సాంకేతిక జ్ఞానం, భౌతిక శాస్త్ర సూత్రాల సమ్మేళనంగా నిలుస్తుంది. 1940 చివరలో వనపర్తి సంస్థానాధీశులు రాజా రామేశ్వరరావు ఈ ప్రాజెక్టును రూపొందించారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో సైఫన్ టెక్నాలజీని చూసిన తర్వాత, దానిని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అనుసరించారు. తల్లి సరళాదేవి పేరు మీద ఈ ఆనకట్టకు పేరు పెట్టారు. 1949లో పునాదులు వేయబడి 1959లో పూర్తయిన ఈ ప్రాజెక్టు స్వాతంత్ర్యానంతర కాలంలోనే సాగునీటి రంగంలో కొత్త మార్గం చూపింది. ఇది కేవలం నీటి నిల్వ కాకుండా, మానవ ప్రమేయం లేని ఆటోమేటిక్ వ్యవస్థగా రూపొందింది. సాధారణ ఆనకట్టల్లో గేట్లు తెరిచి మూయాల్సి వస్తుంది. కానీ ఇక్కడ క్యూ ఆకారంలోని గొట్టాలు (సైఫన్లు) అమర్చబడ్డాయి. ఇవి ఫిజిక్స్‌లోని వాక్యూమ్ సూత్రం మీద ఆధారపడి పనిచేస్తాయి. డ్యాంలో నీటి మట్టం నిర్ణీత స్థాయిని దాటగానే గొట్టాల్లోకి నీరు చేరుతుంది. మరింత పెరిగితే గాలి పూర్తిగా బయటకు వెళ్లి శూన్యత ఏర్పడుతుంది. ఆ ప్రెజర్ తేడా వల్ల నీరు వేగంగా కిందకు లాగబడి నదిలోకి ప్రవహిస్తుంది. నీటి మట్టం తగ్గగానే గాలి తిరిగి ప్రవేశించి ప్రవాహం ఆగిపోతుంది. ఇలా గేట్లు, మోటార్లు లేదా మానవ నియంత్రణ అవసరం లేకుండా పూర్తి స్వయంచాలకంగా నడుస్తుంది. ఆసియాలో ఇలాంటి సైఫన్ వ్యవస్థ ఉన్న ప్రాజెక్టుల్లో ఇది రెండోది. చిన్న సామర్థ్యం (సుమారు 0.5 టీఎంసీ) ఉన్నప్పటికీ, వేల ఎకరాల సాగుకు మద్దతు ఇస్తూ స్థిరమైన నీటి నిర్వహణకు ఉదాహరణగా నిలుస్తోంది. సుమారు 4,500 ఎకరాల వ్యవసాయ భూమికి సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు స్థానిక రైతులకు జీవనాధారంగా మారింది. వర్షాధార ప్రాంతాల్లో నీటి లభ్యతను నిర్ధారించడం ద్వారా పంటల ఉత్పాదకతను పెంచింది. ఇలాంటి సహజ ఆధారిత పరిష్కారాలు నేటి కాలంలో మరింత అవసరం. వాతావరణ మార్పులు, విద్యుత్ కొరత, నిర్వహణ ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో సరళా సాగర్ లాంటి మోడళ్లు స్ఫూర్తినిస్తాయి. ఈ వ్యవస్థ గురుత్వాకర్షణ, వాతావరణ పీడనం, శూన్యత వంటి ప్రాథమిక సూత్రాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. నీరు పైనుంచి కిందకు ప్రవహించే సహజ ధోరణిని నియంత్రించడం ద్వారా వరద నీటిని సురక్షితంగా విడుదల చేస్తుంది. ఇది పర్యావరణపరంగా కూడా లాభదాయకం. విద్యుత్ వినియోగం లేకపోవడం, యంత్రాల నిర్వహణ ఖర్చు తగ్గడం, దీర్ఘకాలిక మన్నిక పెరగడం వంటి ప్రయోజనాలు ఉన్నాయి. ఆధునిక ఇంజనీర్లు ఈ సాంకేతికతను చూసి ఆశ్చర్యపోవడం సహజం, ఎందుకంటే ఇప్పటి అధునాతన సెన్సార్లు, కంప్యూటర్ నియంత్రణలు లేకుండానే దశాబ్దాలుగా నమ్మకంగా పనిచేస్తోంది. సరళా సాగర్ కేవలం ఒక ఆనకట్ట కాదు. ఇది మానవ ఆలోచన, ప్రకృతి శక్తుల సమన్వయానికి ప్రతీక. విదేశీ సాంకేతికతను స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చి, దీర్ఘకాలం నిలిచే వ్యవస్థను సృష్టించడం దీని గొప్పతనం. ఆధునిక ప్రాజెక్టులు సంక్లిష్ట యంత్రాలపై ఆధారపడుతున్నప్పుడు, ఇలాంటి సాధారణమైన కానీ సమర్థవంతమైన పరిష్కారాలను పునఃసమీక్షించాల్సిన అవసరం ఉంది.

## హిరోషిమా డ నాగసాకి దినోత్సవాన్ని పురస్కరించుకుని “యుద్ధాలు ఉపయోగకరంగా ఉన్నాయా లేదా?” అనే అంశంపై వ్యాస రచన పోటీ

**కరీంనగర్ :** ఎర్రంరాజు సింగమరాజు అధ్యక్షతన వుత్తూరి దుర్గా ప్రసాద్ కార్యక్రమ కో-చైర్మన్‌గా వ్యవహరించగా. యుద్ధం యొక్క వినాశకరమైన పరిణామాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం మరియు శాంతి, సామరస్యం మరియు అహింస యొక్క ఆదర్శాలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యంగా సాగింది. కరీంనగర్ జిల్లా సోమారం గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ మరియు లో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు వ్యాసరచన పోటీలో చురుకుగా పాల్గొని శాంతియుత సహజీవనం మరియు ప్రపంచ ఐక్యత యొక్క ప్రాముఖ్యతపై ఆలోచనాత్మక అభిప్రాయాలను అందించారు. సభను ఉద్దేశించి అధ్యక్షుడు మ్యాదం శివకాంత్ పటేల్ మానవత్వం, కరుణ మరియు సేవా విలువలను నిలబెట్టాలని విద్యార్థులను ప్రోత్సహించారు, శాంతియుత సమాజాన్ని నిర్మించడంలో యువ తరం కీలక పాత్ర పోషిస్తుందని ఉద్ఘాటించారు. ముక్క శరత్ కృష్ణ మాట్లాడుతూ హిరోషిమా ఉ నాగసాకి దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు మరియు శాంతి మరియు సామాజిక బాధ్యతకు కట్టుబడి బాధ్యతాయుతమైన పౌరులుగా మారడానికి విద్యార్థులను ప్రేరేపించారు. వ్యాసరచన పోటీలో విజేతలుగా నిలిచిన వారికి మెమెంటోలు, సర్టిఫికెట్లు మరియు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బందిని కూడా అభినందించారు. పర్యావరణ సేవా కార్యక్రమాలలో భాగంగా, క్లబ్ పాఠశాల సిబ్బందికి “ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి” అనే సందేశంతో బట్ట సంచులు పంపిణీ చేసింది . మరియు పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర జీవనాన్ని ప్రోత్సహించడానికి పాఠశాల ఆవరణలో చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమంలో అధ్యక్షుడు మైదం శివకాంత్ పటేల్, బట్టు వినోద్, మెతుకు కృష్ణ చైతన్య, ముక్కా శరత్ కృష్ణ, ఐతా సూరజ్, ఎర్రంరాజు సింగమరాజు, వుత్తూరి దుర్గా ప్రసాద్, కోల అన్నారెడ్డి , క్లబ్ సభ్యులు, పాఠశాల సిబ్బంది, మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులలో శాంతి, పర్యావరణ పరిరక్షణ, మరియు సమాజ సేవ అనే సందేశాన్ని బలోపేతం చేస్తూ ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది.

## జల మహోత్సవం హర్ ఘర్ జల్

ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు లక్ష్యం

జల్ జీవన్ మిషన్ తెలంగాణ ఆధ్వర్యంలో నీటి సంరక్షణపై అవగాహన






**యాలాల (ఆగస్టు7) ప్రజా జ్యోతి** జల్ జీవన్ మిషన్ తెలంగాణ ఆధ్వర్యంలో “హర్ ఘర్ జల్ జల్ అర్పణ దివస్” సందర్భంగా పెర్కంపల్లి గ్రామంలో జల మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. హర్ ఘర్ జల్ కార్యక్రమంలో భాగంగా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి అందిస్తున్న సురక్షిత తాగునీటిని ప్రజలు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూర్ మిషన్ భగీరథ ఏఈ వేణు మాధవ్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న నీరు సురక్షితమైనదని,ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణ కోసం భగీరథ తాగునీటినే వినియోగించాలని సూచించారు. జల్ జీవన్ మిషన్ ప్రధాన లక్ష్యం ప్రతి ఇంటికి నాణ్యమైన, సురక్షితమైన తాగునీటిని అందించడమేనని అధికారులు వివరించారు. కార్యక్రమంలో నీటి వనరుల పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, తాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించడం,నీటి నాణ్యతను కాపాడుకోవడం వంటి అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబం నీటి సంరక్షణలో భాగస్వామ్యం కావాలని, భవిష్యత్ తరాలకు నీటిని భద్రపరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. అనంతరం గ్రామ ప్రజలతో “ప్రతి ఇంటికి నల్లా ద్వారా సురక్షితమైన తాగునీరు ప్రతి ఒక్కరి బాధ్యత నీటి సంరక్షణ” అనే ప్రతిజ్ఞ చేయించి,నీటి సంరక్షణ సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి నర్సిములు,పంచాయతీ కార్యదర్శి మహబూబ్ ఉపసర్పంచ్,శ్రీనివాస్ వార్డు సభ్యులు,యువ నాయకులు హరీష్ గౌడ్,గ్రామ ప్రజలు,మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీ అధ్యక్షునిగా చాకలి మనోహర్ నియామకం



**బంట్వారం ఆగస్టు 07 (ప్రజాజ్యోతి).** : బంట్వారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షునిగా చాకలి మనోహర్ నియామకం, మండల కేంద్రంలోని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి , మాజీ అధ్యక్షులు వెంకటేశం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు, ఉపాధ్యక్షులుగా ఆలంపల్లి మహేష్, రాసప్ప, జనరల్ సెక్రెటరీగా, పాలేపల్లి గఫూర్, హరిశ్వర్ రెడ్డి, గ్రామ యూత్ అధ్యక్షునిగా దోరటి రాజ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు చాకలి మనోహర్ మాట్లాడుతూ,,, గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీనీ బలోపేతం చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచారం యాదగిరి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనగమ ప్రభాకర్, కావలి శ్రీకాంత్, ఆలంపల్లి శ్రీనివాస్,జంగంగారి ఆశయ, యువ నాయకులు దోరేటి సుధాకర్, రమేష్, సంతోష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## అమ్మపాలే బిడ్డకు అమృతం

శిశువుకు తొలి రక్షణ కవచం

సర్పంచ్ కోలి వెంకటేశ్వర్, అంగన్వాడీ టీచర్లు



**ధారూర్, ఆగస్టు 07(ప్రజా జ్యోతి):** పుట్టిన పిల్లలకు అమ్మపాలే అమృతం వంటివనీ సర్పంచ్ కే.వెంకటేశ్వర్, అంగన్వాడీ టీచర్లు బాలింతలకు అవగాహన కల్పించారు. శు క్రవారం మండలంలోని నాగసమందర్ గ్రామంలో అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ..తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని తల్లిపాలలో విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్‌లు వంటి ఎన్నో పోషక గుణాలు ఉంటాయన్నారు. శిశువులకు తొలి ఆరు నెలలు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని, ఎలాంటి ఇతర ఆహారం అవసరం లేదని అవగాహన కల్పించారు. తల్లిపాలు శిశువులో రోగనిరోధక శక్తిని పెంచి అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి ఆరోగ్యం కూడా మెరుగుపడి ప్రసవానంతర సమస్యలు తగ్గుతాయని వివరించారు. పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించడం ఎంతో కీలకమని, ఇది శిశువు ఎదుగుదలకు బలమైన పునాదిగా నిలుస్తుందని చెప్పారు. ఆరు నెలల తర్వాత కూడా పోషకాహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలు ఇవ్వాలని గర్భిణులకు, బాలింతలకు వివరించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమన్నీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, భాగ్యలక్ష్మి, జగదీశ్వరీ హెల్త్ అసిస్టెంట్ సురేందర్, ఆశా వర్కర్లు లావణ్య, లక్ష్మీ, మనీల, ఉపాధ్యాయులు, వార్డ్ సభ్యులు, బాలింతలు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.